



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



అమరావతిలో నేడు ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సు

3

## పరుగులు పెడదాం..

- పేదల కోసం పెద్దలను ఆకర్షిద్దాం..
- త్వరలో మార్గదర్శులతో భేటీ కానున్న సీఎం
- పీ4-జీరో పావర్టీపై సమీక్షలో సీఎం కీలక నిర్ణయాలు

3



పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి మహాసమాధిని గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించి.. ఆయన పాదాలపై పుష్పగుచ్ఛముంచుతున్న దృశ్యం. సీఎం చంద్రబాబుతో కలిసి మహాసమాధిని సందర్శించి నమస్కరిస్తున్న విద్యా మంత్రి నారా లోకేష్. అనంతరం సత్యసాయి శతజయంత్యుత్సవాలపై సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు రత్నాకర్, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### గురుకులాన్ని తలపించేలా...



5

ఈ దృశ్యం చూస్తుంటే -మహర్షుల కాలంలో విద్యను చెప్పే గురుకుల దృశ్యం గుర్తొస్తోంది కదూ! అకుంఠిత కృషితో అపార జ్ఞానాన్ని సముపార్జించుకున్న చంద్రన్న -చదువుకు వచ్చిన పిల్లలతో ఓనమాలు చెప్పిస్తున్నట్టు లేదూ! అనునిత్యం జనంలో.. జనంతో ఉండాలని కోరుకునే చంద్రన్న -గురుపౌర్ణమి రోజున పాలనా వత్తిళ్లకు దూరంగా పసిపాపడై పిల్లలతో సమయం చూసుకోకుండా గడిపారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ స్కూల్లో విద్యామంత్రి లోకేష్ సారధ్యంలో నిర్వహించిన మెగా పీటీఎం 2.0లో చంద్రబాబు ఆహ్లాదంగా గడిపారు. పిల్లల కోసం ప్రభుత్వం ఏం చేయబోతోందో చెప్పారు. అమ్మసాటి పథకం 'తల్లికి వందనం'తో బాగా చదువుకోవాలని హితవు చెప్పారు. తరగతి గదులు తిరిగారు. ప్రోగ్రెస్ కార్డులు చూశారు. ప్రశ్నలు వేశారు. పాఠాలు చెప్పారు. సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వ్యత్యాశాన్ని విశదీకరించారు. డిజిటల్ క్లాసులు వంటబట్టించుకునే మెళకువలు నేర్పారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే పక్క బెంచీ ఫ్రెండులా దగ్గర కూర్చుని మాట్లాడుతుంటే.. ఉత్సాహపరుస్తుంటే -కొత్తచెరువు జెడ్పీ స్కూలు పిల్లలు మురిసిపోయారు. తల్లిదండ్రులు పొంగిపోయారు. ఈ ఒక్క ఘట్టంతో -స్కూల్‌ని ఎప్పటికీ టాప్ ర్యాంకులోనే ఉంచాలని టీచర్లు కృతనిశ్చయులయ్యారు. రాష్ట్రంలో చదువుల వాతావరణాన్ని ఆవిష్కరించటంలో విద్యామంత్రి నారా లోకేష్ చూపిన చొరవ, చేసిన కృషికి ముఖ్యమంత్రిగా మామూలు ప్రశంసలే ఇచ్చినా.. నిబద్ధతతో కొడుకు సాధించిన ఘనతకు మనసు లోలోపలే 'పుత్రోత్సాహము తండ్రికి..' అని మురిసిపోయినంత హాయిగా కనిపించారు. ఆద్యంతం పండువ వాతావరణంలో సాగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పూర్తి కథనాలు లోపలి పేజీలలో..

## జగన్‌రెడ్డి.. ట్రాక్టర్ల బూమరాంగ్



- మామిడి రైతుల పరామర్శ పేరుతో నాటకం
- దండుపాళ్యం బ్యాచ్ డ్రామా బట్టబయలు

9

# బాలల భవిత.. గురువులదే బాధ్యత

## 2కోట్ల మందితో పేరెంట్ టీచర్ మీటింగ్ గొప్ప ముందడుగు



- ఏడాదిలో విద్యాశాఖ సంస్కరణలు ప్రశంసనీయం
- చదువుల వాతావరణం స్పష్టమవుతోంది...
- ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా సర్కారీ బడులు
- పిల్లలందరినీ చదివించాలనే 'తల్లికి వందనం'
- మా హయాంలో 12 డీఎస్సీలతో 1.66 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ
- పుట్టపర్తి పీటీఎం 2.0లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన సీఎం
- తల్లి పేరిట మొక్క నాటేలా విద్యార్థులకు మొక్కల పంపిణీ
- విద్యార్థులతో మధ్యాహ్న భోజనంలో ముఖ్యమంత్రి, విద్యామంత్రి
- కొత్త చెరువు జెడ్పీ హైస్కూలులో 4 గంటలు గడిపిన సీఎం

2

*విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యత. ఆధునిక దేవాలయాలైన పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత మాత్రం మన అందరిదీ. రాష్ట్రంలో రెండోసారి విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తోన్న విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. గురుపౌర్ణమి రోజునే రాష్ట్రవ్యాప్తంగా 61వేల పాఠశాలల్లో 2.28 కోట్లమందితో ఇలాంటి సమావేశం నిర్వహించడం... మళ్లీ రాష్ట్రంలో చదువుల సంప్రదాయం పరిఢవిల్లిన భావన కలుగుతోంది. రాష్ట్ర విద్యా ప్రగతికి ఇది గొప్ప ముందడుగు. ఉన్నత చదువులు చదివిన లోకేష్.. ఏరికోరి విద్యామంత్రి పదవి తీసుకున్నారు. సర్కారీ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఆయన భుజస్కంధాలపై ఉంది. సంకల్పశుద్ధితో విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించి -రాష్ట్ర విద్యారంగాన్ని సమున్నత స్థానానికి చేరుస్తారని ఆశిస్తున్నా.*

*-సీఎం చంద్రబాబు నాయుడు*




శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జెడ్పీ హైస్కూలులో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో మాట్లాడుతున్న లోకేష్

# పూర్వ విద్యార్థులూ.. చేయి కలపండి

**చదువు చెప్పిన పాఠశాలల అభివృద్ధికి మీవంతుగా ముందుకురావాలి**

- పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు
- నైపుణ్యాల పెంపుదలకు లీప్ పేరుతో ఏపీ మోడల్ స్కూలు ఎడ్యుకేషన్
- విలువలతో కూడిన విద్యకోసం చాగంటి కోటేశ్వరరావు ద్వారా పుస్తకాలు
- 2.3 కోట్లమంది భాగస్వాములైన ఈ మెగా పీటీఎం చరిత్రలోనే రికార్డు
- కొత్తచెరువు మెగా పీటీఎం కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

4

నాన్నా.. నీకు వందనం



# బాలల భవిత..
# గురువులదే బాధ్యత

- ఏడాదిలో విద్యాశాఖ సంస్కరణలు ప్రశంసనీయం
- చదువుల వాతావరణం స్పష్టమవుతోంది...
- ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారీ బడులు
- పిల్లలందరినీ చదివించాలనే 'తల్లికి వందనం'
- 2కోట్ల మందితో పేరెంట్ టీచర్ మీటింగ్ గొప్ప ముందడుగు
- మా హయాంలో 12 డీఎస్సీలతో 1.66 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ
- పుట్టపర్తి ఎంపిటీఎం 2.0లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన సీఎం
- తల్లి పేరిట మొక్క నాటేలా విద్యార్థులకు మొక్కల పంపిణీ
- విద్యార్థులతో మధ్యాహ్న భోజనంలో ముఖ్యమంత్రి, విద్యామంత్రి
- కొత్త చెరువు జెడ్పీ హైస్కూలులో 4 గంటలు గడిపిన సీఎం
- విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో సీఎం ముఖాముఖీ



సత్యసాయి జిల్లా, పుట్టపర్తి (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు సీఎం ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. విద్యార్థుల తల్లితండ్రులు-ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముందు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. కేంబ్రిడ్జి, స్టాన్‌ఫర్డ్‌లో చదువుకుని రాజకీయాల్లోకి వచ్చిన నారా లోకేష్ ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారని సీఎం అన్నారు. ఆధునిక దేవాలయాలైన పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత మన అందరిదీ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండోసారి విద్యార్థుల తల్లి తండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నానని అన్నారు. గురుపౌర్ణమి రోజునే రాష్ట్రవ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్లమందితో సమావేశం నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని.. ఇది గిన్నీస్ రికార్డుల్లోకి ఎక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యార్థిగావున్న సమయంలో తాను కూడా పాఠశాల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేక పోయానని గుర్తు చేసుకున్నారు. తన సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్నీ విడవకుండా వెళ్లి లోకేష్‌ను కేంబ్రిడ్జిలో చదివించేంత వరకూ శ్రద్ధ పెట్టారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపట్ల శ్రద్ధ వహించి.. భవిష్యత్‌ను తీర్చిదిద్దటంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక సామాజిక వికాసానికి పని చేసే ప్రభుత్వంగా గతంలో డ్వాక్రా సంఘాలనే బలమైన పొదుపు వ్యవస్థను రూపకల్పన చేసి వారి అభివృద్ధికి తోడ్పాడ్డామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రతీ కుటుంబంలోని పిల్లలందరినీ చదివించాలనే లక్ష్యంతో 'తల్లికి వందనం'పథకం అమలుచేస్తున్నామని వివరించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ ఈపథకాన్ని వర్తింపచేసి.. ఆ కుటుంబాల్లో వెలుగులు తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.



## బాలల భవిత తీర్చిదిద్దే బాధ్యత లోకేష్‌దే

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను మంత్రి లోకేష్ ఏరికోరి తీసుకున్నారని సీఎం అన్నారు. స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జిలాంటి విద్యాసంస్థల్లో చదువుకున్న ఆయన.. రాష్ట్రంలోని విద్యార్థులకూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తారన్న ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. "గతేడాది మొదటి విడత పేరెంట్ టీచర్ మీటింగ్‌ను 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాం. ఈసారి ప్రైవేటు స్కూళ్లలో సైతం సమావేశాలు నిర్వహించేలా చర్యల తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవని నో వేకెన్సీ బోర్డు పెట్టారంటే.. రాష్ట్రంలో విద్యా నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం సగర్వంగా ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు అత్యుత్తమ నైపుణ్యముంది. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28కోట్ల మంది హాజరయ్యారు. గిన్నీస్ రికార్డు సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహించాం. తల్లి పేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నాం. మొక్కను సంరక్షిస్తూ పురోగతి నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చాం. విద్యార్థుల హాజరు, మార్కులు, ప్రవర్తన ఇలా అన్ని అంశాలను లీప్ యాప్ ద్వారా అందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్‌లు ఇచ్చాం. విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు పెట్టలేదు.విద్యార్థి కిట్ల కోసం రూ.980 కోట్లు వెచ్చించాం.విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసి వారిని ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు ఇస్తున్నామని.. ఈ విద్యార్థులకు నచ్చిన కళాశాలల్లో చదువుకునేలా ప్రణాళిక చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాబోయే కాలంలో భవిష్యత్ అంతా నాలెడ్జి ఎకానమీదేనని.. దానిని అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

## డీఎస్సీలతో టీచర్ల నియామక ఘనత మాదే

కూటమి అధికారంలోకి రాగానే.. 16,347పోస్టులతో మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆగస్టులోగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా శిక్షణ తీసుకుని పాఠశాలలకు వస్తారని సీఎం వివరించారు. గతంలోనూ 12 సార్లు డీఎస్సీలు వేసి 1.66లక్షలమంది టీచర్లను నియమించిన ఘనత తమదేనన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. గత ఐదేళ్లలో టోఫెల్, ఐబీ సిలబస్ పేరిట గందరగోళపరిచారని.. ఏ ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను కూడా పారదర్శకంగా నిర్వహించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యాశాఖలో అమలుచేస్తున్న సంస్కరణలతోపాటు వ్యవస్థను మెరుగు పర్చేందుకు తల్లితండ్రులు, ఉపాధ్యాయుల అందరి నుంచి సూచనలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ ఏజెన్సీలో పెద్దఎత్తున గంజాయి పండించారని.. డ్రగ్స్‌కు కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చారని సీఎం అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని స్పష్టం చేశారు. గంజాయి పండించినా, విక్రయించినా అదే వారికి చివరి రోజు అవుతుందని సీఎం హెచ్చరించారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం ద్వారా మత్తు మహమ్మారిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మత్తుపదార్థాలు విక్రయించే వారి ఆస్తుల స్వాధీనంతోపాటు ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు రాకుండా కట్టడిచేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

## వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు పాఠం

విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 2.0లో భాగంగా విద్యా మంత్రి లోకేష్‌తో కలిసి కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులు-తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. తొలుత పాఠశాల ఆవరణలో విద్యార్థులు చిత్రించిన 'తల్లికి వందనం' పోస్టర్లు, కళారూపాలను సీఎం తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎన్సీసీ క్యాడెట్లతో కలిసి ఫోటో దిగారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముచ్చటించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చిన సీఎం, మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆశీర్వదించారు. విద్యార్థులు హాజరు, మార్కుల వివరాలను స్వయంగా తల్లితండ్రులకు వివరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల వివరాలను తెలియచేసేలా సమాచారం పంపుతున్నామని విద్యాశాఖ మంత్రి లోకేష్.. ముఖ్యమంత్రికి వివరించారు. విద్యార్థులను పాఠశాలకు నిరంతరం పంపేలా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

- (మిగతా వివరాలు 3లో)

## వైసీపీ దాష్టీకంలో గాయపడిన ఫోటోగ్రాఫర్‌కు సీఎం పరామర్శ

**గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్**



చిత్తూరు (చైతన్య రథం): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్‌పై వైసీపీ రౌడీమూకల దాడిని సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు ఎక్స్ లో పోస్టు పెడుతూ..'విధి నిర్వహణలో వున్న మీడియా ఫోటోగ్రాఫర్‌పై తీవ్ర స్థాయిలో దాడిచేసి గాయపరచడం అమానుషం. ప్రస్తుతం చిత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివ కుమార్‌కు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాను. ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, అందుతున్న చికిత్స గురించి మాట్లాడాను. శివ కుమార్‌కు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాను. నాయకుల ప్రోద్బలంతో దాడి జరిగిన విధానం గురించి శివకుమార్ వివరిస్తుంటే చాలా బాధ కలిగింది. నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలపై, మీడియా ప్రతినిధులపై ఈ తరహా దాడులను క్షమించేది లేదు. బాధితకుటుంబానికి అండగా ఉంటాం. శివకుమార్‌పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను. మీడియా హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతిలో నేడు ప్రపంచ జనాభా దినోత్సవం తొలి సదస్సు


**- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): ప్రపంచ జనాభా దినోత్సవం నేడు.ఈ సందర్భంగా అమరావతిలో జరగనున్న మొదటి సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. రాష్ట్ర సచివాలయం సమీ పంలో జరిగే సదస్సుకు ఉదయం 10:30 గంటలకు సీఎం హాజరవుతారు.

# పీ-4పై ఇక పరుగులే!

- **పేదల కోసం పెద్దలను ఆకర్షిద్దాం..**
- **త్వరలో మార్గదర్శులతో భేటీ కానున్న సీఎం**
- **పీ4-జీరో పావర్టీపై సమీక్షలో సీఎం కీలక నిర్ణయాలు**


అమరావతి (చైతన్య రథం): పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. త్వరలో మార్గదర్శకులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ కాబోతున్నారు. పీ4 -జీరో పావర్టీ కార్యక్రమంపై గురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు సమీక్ష జరిపారు. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు 18,332మంది ముందుకొచ్చారు. వీరిలో పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాలవారు ఉన్నారు. వీరి ద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతోపాటు.. మార్గదర్శిగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి స్వయంగా వారితో చంద్రబాబు సమావేశం కానున్నారు.మార్గదర్శులుగా ఉండే 200మంది టాప్ ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, భారీ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతి నిధులు, సెలబ్రిటీలతో సీఎం సమావేశం కానున్నారు. ఈ నెల 18న అమరావతిలో వీరిని డిన్నర్‌కు ఆహ్వానించాలనే చర్చ ఈ సమీక్షలో జరిగింది. పీ-4 లక్ష్యాలను వివరించి మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా



ప్రణాళికలను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్ధంగావున్న అనేక వర్గాలవారిని ఒక తాటిపైకి తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నారు. కార్యక్రమంలో ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో బాలుడి మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా

అమరావతి (చైతన్య రథం): ప్రకాశం జిల్లా కంభం మండలం లింగోజీపల్లిలో రెండున్నరేళ్ల బాలుడు లక్షిత్ మృతి ఘటనపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి సీఎం వివరాలు తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం అంగన్‌వాడి కేంద్రం నుంచి బయటకు వెళ్లిన లక్షిత్ దారి తప్పి అడవిలోకి వెళ్లిపోయాడని ఎస్పీ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు వచ్చిన సమయం నుంచీ జాగిలాలు, డ్రోన్లతో సెర్చ్ చేశామని... డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక



బృందాలను నియమించి బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నం చేశామని ఎస్పీ వివరించారు. అడవిలో చిక్కుకుపోయి రెండు రోజులపాటు, ఆహారం నీరు అందక లక్షిత్ మృతి చెందినట్టు ప్రాథమిక అంచనాకు వచ్చామని ఎస్పీ తెలుపగా... ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సిఎం ఆదేశించారు. తల్లి కాన్పు కోసం అమ్మమ్మ ఇంటికి వచ్చిన లక్షిత్ అనధికారికంగా అంగన్ వాడీ సెంటర్ కు వచ్చిపోతున్నాడు. ఈ ఘటనలో అంగన్‌వాడి కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం ఉందా అనే అంశంపైనా దర్యాప్తు జరపాలని సీఎం ఆదేశించారు.

# బాలల భవిత.. గురువులదే బాధ్యత



*(2వ పేజీ తరువాయి)*

అనంతరం పాఠశాలలోని తరగతి విద్యార్థులకు చెందిన తరగతి గదిని పరిశీలించి వారితో మాట్లాడిన ముఖ్యమంత్రి.. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి వారిలో స్ఫూర్తిని నింపేలా దిశానిర్దేశం చేశారు. తర్వాత పాఠశాలలోని 8 తరగతి గదిలోకి వెళ్లిన సీఎం.. కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠం చెప్పారు. సోషల్ సైన్స్‌లోని వనరులు అనే పాఠాన్ని విద్యార్థులకు బోధించారు. మరోవైపు విద్యార్థులతో కలిసి బెంచిపై కూర్చున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన సోషల్ సైన్స్ పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలను కూడా ఇతరులు మరోసారి వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సీఎం సూచనలు చేశారు. విద్యుత్, నీరులాంటి వనరుల సద్వినియోగం సామాజిక బాధ్యత అంటూ విద్యార్థులకు వివరించి చెప్పారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలవైపు విద్యార్థులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

### గచ్చుపైనే కూర్చుని విద్యార్థులతో భోజనం

గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పారిపోయిందని, ఇప్పుడు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉందని సీఎం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు పుట్టపర్తిలో స్టేడియం నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. కొత్తచెరువు పాఠశాల స్థల దాత, భవనాన్ని నిర్మించి ఇచ్చిన పీవీ సూర్యనారాయణ, పార్వతమ్మ దంపతులను ముఖ్యమంత్రి సత్కరించారు. మరోవైపు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ సమావేశంలో నినదించి విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు ముఖ్యమంత్రి మొక్కలను పంపిణీ చేశారు. వాటి పురోగతిని నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టును కూడా అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా ముఖ్యమంత్రి సమక్షంలో తమ తల్లులకు నమస్కరించి వారినుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కొత్త చెరువు జెడ్పీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని వారితో కలిసి గచ్చుపైనే కూర్చుని ముఖ్యమంత్రి చంద్రబాబు భుజించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సైతం అక్కడే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యత, రుచి బాగుందని సీఎం కితాబిచ్చారు.



## పాఠశాలల అభివృద్ధిలో..

# పూర్వవిద్యార్థులు భాగస్వాములు కావాలి

- పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు
- నైపుణ్యాల పెంపుదలకు లీప్ పేరుతో ఏపీ మోడల్ స్కూలు ఎడ్యుకేషన్
- విలువలతో కూడిన విద్యకోసం చాగంటి కోటేశ్వరరావు ద్వారా పుస్తకాలు
- 2.3 కోట్లమంది భాగస్వాములైన ఈమెగా పీటీఎం చరిత్రలోనే రికార్డు
- కొత్తచెరువు మెగా పీటీఎం కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్



కొత్తచెరువు(చైతన్యరథం): ప్రస్తుతం ఉన్నతస్థానాల్లో ఉన్న వారంతా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో గురువారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విజయం వెనక ఒక టీచర్ ఉంటారన్నారు. బ్లాక్ బోర్డ్ మీద చాక్‌పీస్‌తో అక్షరాలు రాసి ఛాంపియన్స్‌ని తయారు చేస్తారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చదువుతోపాటు జీవిత పాఠాలు కూడా నేర్పుతారు. స్టూడెంట్ ర్యాంక్ కొడితే టీచర్‌కి ఆనందం, స్టూడెంట్‌కి ఉద్యోగం వస్తే టీచర్‌కి పండగ. అందుకే మనం ఎంత ఎత్తుకి ఎదిగిన మనకి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, మనం చదువుకున్న స్కూల్‌ని జీవితాంతం మర్చిపోకూడదు. కొత్తచెరువు గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. గతంలో ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి జరిపిన పోరాటంలో ఈ గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

### త్వరలోనే కొత్త టీచర్ల నియామకం

నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం. గతంలో కేవలం 1200 మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలు ఉండగా, ఇప్పుడు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా 9,600 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటుచేశాం. బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొందించాం. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమ చేశాం. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యాలను పెంచడమే లక్ష్యంగాచేసుకుని మేము LEAP(లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్రా మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టాం.దేశంలోనే అతిపెద్ద నియామకాలలో ఒకటైన మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించాం, ఆగస్టు నెలాఖరులోగా 16,347 మందికి ఉపాధ్యాయులుగా నియామక ఉత్తర్వులు అందజేయబోతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య

పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని మేము బలంగా నమ్ముతున్నాం. జ్ఞానం అంతిమ లక్ష్యం స్వేచ్ఛ... సంస్కృతి అంతిమ లక్ష్యం పరిపూర్ణత... జ్ఞానం అంతిమ లక్ష్యం ప్రేమ... విద్య అంతిమ లక్ష్యం శీలం...ఇది చెప్పింది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. గురుపౌర్ణమి రోజు భగవాన్ శ్రీసత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఈ మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా జీవితంలో మరిచిపోలేని రోజు ఇది. ఏపీ విద్యారంగ చరిత్రలోనే సరికొత్త రికార్డు మన మెగా పీటీఎం 2.0. నేను చదువుకునే రోజుల్లో మా స్కూలులో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగేది. కానీ మా నాన్న బిజీగా ఉండటం వల్ల ఎప్పుడు హాజరయ్యేవారు కాదు. ఎప్పుడూ మా అమ్మే వచ్చేవారు. ఇప్పుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగితే వెళ్లడానికి నాకు కుదరడం లేదు, బ్రాహ్మణి వెళుతుంది. కానీ ఈ రోజు మా నాన్న, నేను ఇద్దరం లక్షల మంది పిల్లలు హాజరైన మెగా పీటీఎం 2.0కి వచ్చామని మంత్రి లోకేష్ అన్నారు.

### నాణ్యమైన విద్య అందిస్తున్నాం

మాతృ దేవో భవ... అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు... కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ.ఇక్కడ ఉన్న తల్లులు అందరికీ వందనం. అందుకే కేవలం డబ్బులు ఇవ్వడం కాదు, తల్లుల గౌరవం నిలపాలని మన ముఖ్యమంత్రి చెప్పారు. అమ్మను గుండెల్లో పెట్టుకొని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు, నాణ్యమైన విద్య అందిస్తున్నాం. చిన్నారులను బాయిలర్ కోళ్లలా చూడకుండా.. వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా అన్నీ నేర్పిస్తున్నాం. పది, ఇంటర్ ఫలితాల్లో మనవాళ్లు అద్భుతమైన ప్రతిభచాటారు, వారికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు కూడా ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు.

### రాజకీయాలకు అతీతంగా విద్య

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదు. రాజకీయాలు గేటు బయటే, పాఠశాలలో అడుగుపెట్టడానికి లేదు. విద్యావ్యవస్థలో రాజకీయాలు వద్దు... ఫలితాలపై మాత్రమే దృష్టి పెట్టాలన్నది మా విధానం. విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు, వస్తువులపై గతంలో మాదిరి పార్టీ రంగులు, మా ఫొటోలు ఎక్కడా కనిపించవు. స్కూల్స్‌లో విద్యకు సంబంధించిన కార్యక్రమలు తప్ప ఏ ఇతర కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఒకే రోజు మెగా పీటీఎం నిర్వహించడం ఒక రికార్డు. 2.30 కోట్ల మంది పాల్గొనే అతి పెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్‌గా రికార్డ్ సృష్టించబోతోంది. ఉపాధ్యాయులు, తల్లి-దండ్రులు, విద్యార్థులను అనుసంధానం చేయడమే ఈ మెగా పీటీఎం లక్ష్యం. మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉంది, దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు, పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి

ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేసారా, లేదా అనేది గమనించాలి. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల నుండి అభిప్రాయాలు తీసుకుంటాం. ప్రధాని నరేంద్ర మోదీ.. ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని) పిలుపునిచ్చారు, నాకు అన్న సమానమైన పవనన్న కోటిమొక్కలు నాటాలని సవాల్ విసిరారు. ఆయన సవాలు నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే కోటిమొక్కలు నాటే బాధ్యత స్వీకరిస్తాం. గ్రీన్ పాస్‌పోర్టులో మూడేళ్లపాటు మొక్క పరిరక్షణ వివరాలు పొందుపరుస్తాం. బాధ్యత పెంచేందుకే పిల్లలకు గ్రీన్ పాస్‌పోర్టులు ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### కష్టమైన మార్గాన్నే ఎంచుకోండి

జీవితంలో ఎల్లప్పుడూకష్టతరమైన మార్గాన్నే ఎంచుకోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదు. నాకు విద్యాశాఖ కేటాయిస్తున్నారనే వార్త రాగానే చాలా మంది శ్రేయోభిలాషులు ఫోన్ చేసి, ఆ శాఖ తీసుకోవద్దని సలహా ఇచ్చారు. రోజూ తలనొప్పులతో కూడిన సంక్లిష్టమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పారు. కానీ నేను ఎప్పుడూ సవాళ్లను ఇష్టపడతాను. నేను తొలిసారి పోటీకి ఎంచుకున్న మంగళగిరిలో టీడీపీ అంతకు ముందు 37సంవత్సరాలుగా గెలవలేదు. మొదటి ప్రయత్నంలో నేను ఓడిపోయాను, అయినప్పటికీ నేను అయిదేళ్లు ప్రజలకు సేవచేస్తూనే ఉన్నాను. ఫలితంగా గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేను రాష్ట్రంలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచాను. విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలు తెచ్చామని మంత్రి లోకేష్ వివరించారు.

### విద్యాశాఖను సవాలుగా స్వీకరించా

ఇప్పుడు విద్యాశాఖ నా ముందున్న పెద్ద సవాల్. గత ఏడాది కాలంగా నేను ఈ శాఖలో నెలకొన్న ప్రాథమిక అంశాలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాను. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు కూడా సరిగాలేవు. విద్యా మంత్రిగా నా ప్రయాణం అక్కడ నుంచే ప్రారంభమైంది. కేజీ నుంచి పీజీ వరకు విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గతంలో చిక్కీల నుండి గుడ్లు, యూనిఫాంలు, పాఠశాల గోడల వరకు ప్రతిదీ రాజకీయ పార్టీ రంగులు, నాయకుల ఫొటోలతో నిండి ఉండేది. ఇప్పుడు మేము భారతీయ విద్యకు నిజమైన చిహ్నం అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద అధిక-నాణ్యత గల విద్యా కిట్‌లను అందిస్తున్నాము. గతంలో చిక్కీలు, గుడ్లు, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండేది కాదు. నేడు దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. గత పీటీఎం సందర్భంగా సన్నబియ్యంతో భోజనం పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఆయన సూచన మేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్ట్‌కు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

### మహిళలను గౌరవించేలా పాఠాలు

మొదటిసారిగా విలువ ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుని సలహాదారుగా నియమించాం. కాలం మారింది, విలువలు పడిపోయయి, విలువలతో కూడిన విద్య అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. అయితే తనకు ఎటువంటి సౌకర్యాలు అవసరం లేదని ఆయన చెప్పారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో ప్రత్యేకంగా పుస్తకాలు తయారుచేసి అందిస్తున్నాం. సమాజంలో ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయి. మార్పు ఇంటినుంచే మొదలు కావాలి. గాజులు తొడుక్కున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలు వాడకూడదు. 1,2 తరగతుల టెక్స్ట్ బుక్‌లో ఇంటిపనుల బొమ్మలను స్త్రీ, పురుషులకు చెరోసగం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాం. మార్పు మన మనసు నుంచి, మన ఇంటినుంచి రావాలి. పాఠశాలల్లో విలువలను బోధించడానికి చాగంటి ద్వారా ప్రత్యేక పుస్తకాలు, వీడియోలను అభివృద్ధి చేసి అందిస్తున్నాం. తరగతి గది స్థాయి నుండే మహిళల పట్ల గౌరవం పెంపొందించే పాఠ్యాంశాలను పొందుపర్చాం. పాఠశాలల్లో యోగా, క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. ప్రధాని మోదీ నేతృత్వంలో ఒకేసారి 3 లక్షల మందితో యోగాంధ్ర నిర్వహించి నిర్వహించి రికార్డు సృష్టించాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చి 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీలు, 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించామని మంత్రి లోకేష్ తెలిపారు.

### వీసీలుగా విద్యావేత్తల నియామకం

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేస్తే మేం తిరిగి అమలు చేస్తున్నాం. లక్ష మంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు నీట్, జేఈఈ శిక్షణను అందిస్తున్నాం. విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్లు (వీసీ)గా రాజకీయాలకు సంబంధంలేని ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన విద్యావేత్తలను నియమిస్తున్నాం. ప్రాజెక్ట్ అక్షర ఆంధ్ర ద్వారా రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యతకు కృషిచేస్తున్నాం. పొగాకు, మద్యం వల్ల జరిగే అనర్థాలపై ప్రతి సినిమా ప్రారంభానికి ముందు ఒక ప్రకటన వస్తుంది.. డ్రగ్స్ వల్ల అంతకంటే దారుణమైన పరిస్థితి వస్తుంది. చిత్తూరు జిల్లాలో ఓ తల్లి ఆవేదనను యువగళం సందర్భంగా ప్రత్యక్షంగా చూశాను. ఆ రోజే డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలని నిర్ణయించుకున్నా. విద్యార్థులు ఒక్క క్షణం మనసు అదుపు తప్పి పొరపాటు చేస్తే తల్లిదండ్రులు ఇబ్బంది పడతారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతన్, ఎంపీ బీకే పార్థసారధి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం పండుగ వాతావరణం!

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విజయవంతం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్
- చంద్రబాబు పాదాలకు నమస్కరించిన లోకేష్
- ఆయనతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి
- ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు చెప్పిన చంద్రబాబు, విద్యార్థిగా మారి శ్రద్ధగా విన్న మంత్రి లోకేష్
- పాఠశాలల్లో మార్పులు తీసుకువచ్చారంటూ మంత్రి లోకేష్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు



కొత్తచెరువు (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాదాలకు మంత్రి లోకేష్ నమస్కరించారు. అనంతరం తన నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పీ మాధవి, పిల్లలతో పాటు ముఖ్యమంత్రి పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం పొందారు. తరువాత తల్లల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాల్స్‌ను ముఖ్యమంత్రితో కలిసి మంత్రి లోకేష్ వీక్షించి, ఫొటోలు దిగారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా వారికి ఘనస్వాగతం పలికారు.

## విద్యార్థులతో ఇష్టాగోష్టి

జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముందుగా పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం, హాజరు, తదితర అంశాలతో కూడిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకే కుటుంబానికి చెందిన పదో తరగతి ఏ సెక్షన్‌కు చెందిన పి.రిహాన్ బాష, పి.జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి, మార్కు లు అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్‌కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగస్ట్ నుంచి మెసేజ్ రూపంలో తెలియజేయజేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తెలిపారు.

## ఉపాధ్యాయుడిగా చంద్రబాబు, విద్యార్థిగా లోకేష్

పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి బి సెక్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు 'వనరులు' అనే సబ్జెక్ట్‌పై క్లాస్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముందు బెంచీలో కూర్చొని చంద్రబాబునాయుడు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నా రు. మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వన రులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాఠం బోధిం చారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. సమాజంలో మార్పు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.

## మంత్రి లోకేష్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

భవిష్యత్‌లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునేవారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులు పైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటినుంచే కష్టపడి చదవాలని మార్గదర్శకం చేశారు. అందరికీ గుడ్‌లక్.. ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాజకీయ నాయకులు కావాలనుకునేవారు చేతులు ఎత్తాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అడగగా.. ఎవరూ చేయి పైకి ఎత్తలేదంటూ నవ్వులు పూయించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నారా లోకేష్ బాగా చదువుకున్నారు, మంత్రి అయ్యారు, తల్లికి వందనం అమలు చేశారు, పాఠశాలల్లో మార్పులు తీసుకువచ్చారంటూ ఆయనను ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. మార్కులపై ఆరా తీశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఫొటోలు దిగారు.










చైతన్యరథం

# మహిళలను కించపరిచే పదాలు మానేయాలి



- అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది
- విద్యాశాఖ మంత్రి లోకేష్ పిలుపు
- విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం చంద్రబాబు, లోకేష్ మధ్యాహ్న భోజనం
- చంద్రబాబు తిన్న ప్లేట్‌ను స్వయంగా తీసిన లోకేష్

కొత్తచెరువు (చైతన్యరథం): మహిళలను కించపరిచే పదాలు మానేయాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్బోధించారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ హైస్కూల్‌లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని సీ అంజలి, ఆమె తల్లి రాధమ్మను పలకరించిన మంత్రి లోకేష్.. మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. రాధమ్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తనకు ఇద్దరు పిల్లలని, ఆర్థిక పరిస్థితులు బాగాలేక కుమారుడు భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడని, కుమార్తె అంజలి 9వ తరగతి చదువుతోందని వివరించారు. తాను టైలరింగ్ చేస్తానని, నెలకు రూ.10వేల వరకు ఆదాయం వస్తుందని చెప్పారు. మంత్రి స్పందిస్తూ.. కుమారుడిని పనికి పంపడం తనకు బాధగా ఉందని, కుమార్తెను బాగా చదివించాలని సూచించారు. తాను అన్ని విధాల అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఏం కావాలనుకుంటున్నావని అంజలిని ప్రశ్నించగా.. తాను డాక్టర్ అవుతానంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చింది. బాగా చదుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పదో తరగతి చదివే బిందుప్రియ అనే విద్యార్థిని పలకరించిన మంత్రి లోకేష్.. భవిష్యత్ లక్ష్యం ఏమిటని ప్రశ్నించారు. ఇస్రో శాస్త్రవేత్త కావాలనేది తన లక్ష్యమని, గతేడాది ఇస్రో టూర్‌లో పాల్గొన్నానని, అప్పుడే ఇస్రో శాస్త్రవేత్త కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నానని బదులిచ్చింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. నిన్నటి కేబినెట్‌లో ఏపీ స్పేస్ పాలసీని ఆమోదించామని ఈ సందర్భంగా తెలిపారు. బిందుప్రియకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

### చంద్రబాబు తిన్న ప్లేట్‌ను స్వయంగా తీసిన లోకేష్

విద్యార్థులు, తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిన్న ప్లేట్‌ను మంత్రి నారా లోకేష్ స్వయంగా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్బందులు తీర్చి ఆదుకుంటాం

- పుట్టపర్తిలో ప్రజలు, కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ హామీ
- పలు సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరణ
- మంత్రి లోకేష్‌ను కలిసిన వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు
- ఆందోళన వద్దని మంత్రి భరోసా





పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు పుట్టపర్తి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా.. గురువారం ఉదయం కప్పలబండలోని పారిశ్రామికవాడలో ప్రజలు, కార్యకర్తలను కలుసుకున్నారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి..వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రతి ఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు.

### ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థులకు భరోసా

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసి యూనివర్సిటీ గుర్తింపు విషయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. విద్యార్థుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్.. కలిసికట్టుగా సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనా చెందవద్దని భరోసా ఇచ్చారు. విద్యార్థులు విద్యపై దృష్టిపెట్టాలని, మీ భవిష్యత్‌ను తాను చూసుకుంటానని ధైర్యం చెప్పారు. విశ్వవిద్యాలయాలు రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఈ దిశగా యూనివర్సిటీలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు.




# కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మంత్రి లోకేష్ ముఖాముఖి



- ఒకే ఇంట్లో నలుగురు విద్యార్థులకు అందిన తల్లికి వందనం సాయం
- పిల్లలు, వారి తల్లితో మాట్లాడిన మంత్రి లోకేష్
- ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటానని హామీ

కొత్తచెరువు (చైతన్యరథం): విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి.మాధవి, ఆమె నలుగురు పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువు బీసీ కాలనీకి చెందిన పి.మాధవికి ఎనిమిదో తరగతి చదివే బాలు, ఏడో తరగతి చదివే నరసమ్మ, ఐదో తరగతి చదివే బేబీ, మూడో తరగతి చదివే సన అనే నలుగురు పిల్లలు ఉన్నారు. మాధవి నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందింది. దీంతో పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్ ముందగా తల్లి మాధవి, నలుగురు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. యూనిఫాం, మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లి మాధవి మాట్లాడుతూ.. తమకు తల్లికి వందనం పథకం కింద రూ.52వేల సాయం అందిందని, ఆ నగదును పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నత చదువుల బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగుందని ఈ సందర్భంగా విద్యార్థులు చెప్పారు. మధాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నామని, పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చామని, వర్క్ బుక్‌లు అందజేశామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. తల్లికి వందనం కింద నలుగురు పిల్లలకు సాయం అందించడంతో పాటు.. మంత్రి నారా లోకేష్ తమ పట్ల చూపించిన ఆపాయ్యత పట్ల మాధవి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.



# సత్యసాయి మహా సమాధిని దర్శించిన సీఎం చంద్రబాబు



- సత్యసాయి శతజయంత్యుత్సవాలపై సీఎం సమీక్ష
- అక్కడే.. కేంద్రమంత్రి చౌహాన్‌ను కలిసిన చంద్రబాబు
- కేంద్రమంత్రి దృష్టికి మామిడి సహా ఇతర సమస్యలు



పుట్టపర్తి (చైతన్య రథం): పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి మహాసమాధిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. గురువారం కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అనంతరం ప్రశాంతి నిలయానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. అక్కడేవున్న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం నవంబర్‌లో నిర్వహించనున్న సత్యసాయి శతజయంత్యుత్సవాలపై సమీక్ష నిర్వహించారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు రత్నాకర్‌తోపాటు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి వచ్చిన కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు.

రాష్ట్రంలో మామిడి, ఇతర పంటలకు సంబంధించిన సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం తగు సాయం చేయాలని కోరారు.



# రోజుకు 500 బేళ్లు కొనుగోలు చేయాలి

- తిరస్కరణ పేరుతో వెనక్కి పంపొద్దు
- పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ
- కొరిశపాడులో మరో పొగాకు కొనుగోలు కేంద్రానికి హామీ



అద్దంకి (చైతన్యరథం): పొగాకు రైతుల నుంచి రోజుకు 500 బేళ్ల పొగాకు కొనుగోలు చేయాలని కంపెనీల ప్రతినిధులకు, ఏజెన్సీ నిర్వహకులకు, ఐటీసీ అధికారులకు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జే.పంగులూరు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం మంత్రి గొట్టిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ, క్వాలిటీ పేరుతో పొగాకును వెనక్కి పంపడంతో పాటు మందకొడిగా సాగుతున్న కొనుగోళ్ల వ్యవహారంపై మంత్రి గొట్టిపాటికి పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి పండించిన పొగాకు మొత్తం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. పొగాకు రైతులు నష్ట పోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మామిడి, కోకో, పొగాకు పంటల విషయంలో రైతులకు మద్దతుగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.270 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. దేశ చరిత్రలో పొగాకు పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడం మొదటిసారని తెలిపారు. అది ఆంధ్రప్రదేశ్‌లోనే సాధ్యమని ఆయన తెలిపారు. పొగాకు రైతుల అభ్యర్థన మేరకు... కొరిశపాడులో త్వరలోనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతుల కష్టంతో జగన్ డ్రామాలు....

రైతులు కష్టపడి పండించిన మామిడి పంటను రోడ్లపై పారబోసి వాహనాలతో తొక్కించిన జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం లేకుండా అదనపు ధరతో మామిడి పంటను కొనుగోలు చేస్తున్నా...వైసీపీ అసత్య ఆరోపణలతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పాలన సాగుతుందన్నారు. రాష్ట్రానికి వెన్నుముక అయిన అన్నదాతకు ఎటువంటి కష్టం, నష్టం లేకుండా అన్ని చర్యలూ చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు పలువురు అధికారులు, ఐటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదల ప్రాణాలకు అండ



- జగన్‌కి మాత్రం ప్రజల ప్రాణాలంటే లెక్కలేదు
- పరామర్శల పేరుతో శవరాజకీయాలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- 55 మంది లబ్ధిదారులకు రూ.53 లక్షల విలువైన సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)తో పేదల ప్రాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గంలోని 57 మంది లబ్ధిదారులకు రూ.53 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్‌తో పేదల ప్రాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. కానీ జగన్‌కు మాత్రం ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదని, సొంత పార్టీ కార్యకర్తను కారుతో తొక్కించి చంపినా ఆయనలో కొంచెం కూడా పశ్చాత్తాపం కనిపించడం లేదని దుయ్యబట్టారు. పరామర్శల పేరుతో జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. మామిడి రైతులకు కేజీకి రూ.12 చెల్లిస్తూ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రైతుల పరామర్శ పేరుతో చిత్తూరుజిల్లా బంగారుపాళ్యం లో జగన్ ఆడిన జగన్నాటకాన్ని డ్రోన్ వీడియోల్లో ప్రజల తిలకించడంతో ఆయన అసలు రంగు బయటపడిందన్నారు. జగన్ వైఖరిని వైసీపీ కార్యకర్తలు సైతం తప్పు పడుతున్నారని, జగన్ తీరు మారకుంటే 2029 ఎన్నికల నాటికి వైసీపీ మొత్తం ఖాళీ అవడం ఖాయమని మంత్రి డా.స్వామి అన్నారు.

# 2014-19 మధ్య ఉపాధి హామీ బిల్లులకు మోక్షం

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు
- వైసీపీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా నిలిపేసిన బిల్లుల చెల్లింపులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- గత ప్రభుత్వం క్లోజ్ చేసిన 3,52,788 పనులకు బిల్లులు ఇచ్చేందుకు అంగీకారం
- రూ.180 కోట్ల చెల్లింపులకు మార్గం సుగమం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ విధ్వంసంచేసిన గత పాలకులు... ఉపాధిహామీ పనుల విషయం లోనూ అంతే విధ్వంసకర రీతిలోనే వ్యవహరించారు. 2014-2019 మధ్య కాలంలో నాటి టీడీపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని సమర్ధంగా అమలుచేసి పేదలకు ఉపాధి కల్పించింది. అయితే 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక సుమా రు రూ.300కోట్లకు పైగా విలువైన 4,22,633 ఉపాధిహామీ పనులకు చెల్లిం పులు నిలిపివేసింది. దీంతో ఐదేళ్లపాటు ఆ పనులకు సంబంధించిన సమాచారం లేక పోవడంతో.. 4.22లక్షల పనులకు సంబంధించిన ఫైళ్లను కేంద్రం మూసేసింది. అయితే 2024 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పెండింగ్ బిల్లులను ఒక్కొక్కటిగా చెల్లిస్తూ.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తెచ్చుకుంటూ అభివృద్ధి కార్యక్రమా లు చేపడుతూ వ్యవస్థలను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో పెండింగులో ఉన్న రూ.100కోట్ల నరేగా బిల్లుల ను ఇప్పటి వరకు చెల్లించింది. మిగతా పనులకు స్టేటస్ క్లోజ్ అని పెట్టడంతో డబ్బులు చెల్లించలేకపోయారు. ఇదే సంద ర్భంలో 2014-19మధ్యకాలంలో చేపట్టిన 4.22 లక్షల పనులకు సంబంధించి బిల్లు లు పెండింగులో ఉండిపోవడంపై దృష్టి సారించింది.

## ఏడాది కష్టం..

కేంద్రంతో సంప్రదింపులు జరిపిన మీదట..ఆ పనులకు సంబంధించిన బిల్లులను.. సదురు పనులకు సంబంధించిన ఫైళ్లను మూసేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. మూసేసిన ఆ బిల్లులను రీ-ఓపెన్ చేసి చెల్లించాలని ఏడాది కాలంగా కేంద్ర ప్రభుత్వంతోనూ, ఉపాధి హామీ పథకానికి చెందిన కేంద్రంలోని ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరుపుతోంది. కూటమి ప్రభుత్వ ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడు ఫలించాయి. సుమారు రూ. 180 కోట్ల విలువైన పనుల బిల్లులను మళ్లీ రీ ఓపెన్‌చేశారు. దీంతో 3,52,788 ఉపాధి హామీ పనులను రీసార్ట్ చేస్తూ.. ఆ పనులకుసంబంధించి సుమారు రూ. 180 కోట్ల విలువైన పనులకు బిల్లులు చెల్లించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ఈ ప్రాసెస్‌ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసిన తరువాత దీనికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు విడుదల అవ్వనున్నాయి. దీంతో ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేర్చినట్లవుతుంది.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- ఉత్తమ విద్య కూటమి ప్రభుత్వం లక్ష్యం
- జగన్‌రెడ్డిలా రంగులు, బొమ్మల పిచ్చి లేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు




పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఒక పండుగ వాతావరణంలో జరిగాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాలు చేశారు. పాల కొల్లు పట్టణంలోని బీవీఆర్‌ఎం బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఆదిత్య జూనియర్ కళాశాల, లంకలకోడేరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. బిడ్డలందరికీ తల్లికి వందనం అందజేస్తూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. జగన్ అమ్మఒడితో మాట తప్పి ఒక్కరికి మాత్రమే అమలు చేశారన్నారు. వన్ క్లాస్, వన్ టీచర్ నూతన విధానంతో మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గత పాలనలో మాదిరిగా రంగులు, బొమ్మల పిచ్చితో కాకుండా నాణ్యమైన బ్యాగులు, బెల్టులు, పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు వంటివి అందజేశామని తెలిపారు. మంత్రి లోకేష్ విద్యా విధా నంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఎంఈవో లు గంగాధర శర్మ, వీరాస్వామి, ప్రధానోపాధ్యాయులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, నాయకులు కోడి విజయభాస్కర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమణి, పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దబ్బ ఎస్తేరు రాణి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కర్నేన గౌర్నాయుడు, క్లస్టర్ ఫోర్ ఇన్‌చార్జ్ గాదె చిన్న వెంకన్న, 19వ వార్డు ప్రెసిడెంట్ శ్రీకాకుళపు వెంకటేశ్వరరావు, తమ్మినీడి సత్య నారాయణ, జనసేన నాయకులు తుల రామలింగేశ్వరరావు విన్న కోట గోపి, సర్పంచ్ కోలాటి రాధ, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, నెక్కంటి ఆదినారాయణ, పెనుమత్స సత్యనారాయణ రాజు, కుడక కోటేశ్వరరావు, నల్లమోతు సత్యప్రసాద్, వేగేశ్న మురళీకృష్ణంరా జు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిన్న మనిషిని తొక్కించారు..
## నేడు మామిడికాయలు తొక్కించారు..

- రైతులకు ఏమి చేశారో చర్చకు సిద్ధమా?
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం
- ధాన్యం డబ్బు 100 శాతం జమచేశాం
- మీరు పెట్టి వెళ్లిన బకాయిలు చెల్లించాం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి(చైతన్యరథం): పౌరసరఫరాల సంస్థ ఖరీఫ్, రబీ 2024 -25 సీజన్లో 2,01,934 రైతుల వద్ద నుంచి రూ.4575.32 కోట్ల విలువైన 19,84,098 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బకాయి ల నిమిత్తం గురువారం రూ.659.39 కోట్లను 30,403 రైతుల ఖాతాలో జమ చేసినట్లు వివరించారు. 2024-2025 మొత్తం ఇప్పటివరకు రూ.4575.32 కోట్లను 2,01,934 రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. 100 శాతం సొమ్మును రైతుల ఖాతాల లో జమ చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1674.47 కోట్లను కూడా కూటమి ప్రభుత్వం 84,724 మంది రైతులకు పూర్తిగా జమ చేయటం జరిగిందని వివరించారు. ఒక పార్టీ అధినేత చిల్లర మనస్తత్వంతో గతంలో మనిషిని తొక్కించారు. నేడు చిత్తూరు జిల్లాలో మామిడికాయలు తొక్కించారు.. ప్రశ్నించే మనస్తత్వం మీకుంటే చర్చకు రావాలని కోరారు. ఐదు ట్రాక్టర్లతో రెడీ చేసుకున్న పంటను దొంగ చాటుగా తీసుకు వచ్చి రోడ్డుపై మామిడి కాయలు పోసి కేవలం ఫొటోల కోసం, వీడియోలు కోసం పంటను ట్రాక్టర్లతో తొక్కేయడం దుర్మా ర్గం. రైతులకు మీరు ఏమి చేశారో, కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో చర్చకు రావాలని కోరారు.

వ్యక్తిగత విమర్శలు, పోలీసు అధికారులను బెదిరించడం, కాలు నరుకుతాం.. చేతులు నరుకు తాం అంటూ ప్రజలకు ఇచ్చే సందేశం ఇదేనా అని ప్రశ్నించారు. రైతులపై ప్రేమ ఉంటే వారిని కలిసి సమస్యలు తెలుసుకుని ప్రభు త్వం దృష్టికి తీసుకురావాలి.. శాసనసభలో చర్చించాలి. అలా కాకుండా రాజకీయాలు చేస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరిం చా రు. ప్రజలు, రైతులు, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంద ని తెలిపారు.

### విద్యార్థుల భవిష్యత్‌కు
## అండగా ప్రభుత్వం



- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

సాలూరు/పార్వతీపురం(చైతన్యరథం) :విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుం దని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరు జూని యర్ కళాశాలలో ఏర్పాటుచేసిన తల్లి దండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమా వేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నా రు. ముందుగా సాలూరు ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎంపీసీ చదువుకుని ఇంటర్‌లో 1000 మార్కులకు 967 మార్కులు వచ్చిన కె.రోహిత్ నాయుడు ను మంత్రి అభినందించారు. కె.రోహిత్ నాయుడుకు అమరావతి విట్స్‌లో ఇంజి నీరింగ్ సీటు రావడం చాలా సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో అన్ని వసతులు కల్పిస్తు న్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల, కళాశాల ల్లో చేర్పించాలని కోరారు. అనంతరం జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధా కృష్ణ విద్యామిషన్‌కిట్స్‌ను మంత్రి ప్రారం భించారు. పాఠశాల, కళాశాలలో మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికా రి, డ్వామా సంచాలకులు కె.రామ చంద్రరావు, డీఈవో డి.రాజకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అల్లు సత్యవతి, హైస్కూల్ హెడ్మాస్టర్ ఎన్. జ్యోతి, తహసీల్దారు బి.నీల కంఠారావు, ఎంపీడీవో జి.పార్వతి, ఎంఈవో ఎన్. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

- పైపులైన్ల లీకేజీ, బహిరంగ మలవిసర్జన నియంత్రించండి
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు
- దత్తత తీసుకునేలా మార్గదర్శకులను గుర్తించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అమరావతి(చైతన్యరథం): వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే అంటువ్యాధుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. స్వర్ణాం ధ్ర పీ-4 ఫౌండేషన్, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, వివిధ సంక్షేమ వసతిగృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డెంగ్యూ, మలేరి యా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు డీఎంహెచ్‌ఓ, సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించి రోజు వారీ పర్యవేక్షణ చేయాల న్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని తాగునీటి పైపు లైన్లు లీకేజీ లేకుండా సక్రమంగా ఉండేలా చూడా లని ఆదేశించారు. స్వర్ణాంధ్ర పీ4 కింద ఆగస్టు 15నాటికి రాష్ట్రంలోని 15లక్షల బంగారు కుటుంబాలను(పేదకుటుంబాలు)మార్గదర్శకులు దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్సి యల్ పాఠశాలల్లో పరిశుభ్రతను మెరుగు పర్చడంతో పాటు పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ఆహారం, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసు కోవాలని సూచిం చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా వసతిగృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలలను ఎప్ప టికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి.కృష్ణబాబు గత ఏడాది మొదటి ఆరు మాసాల్లో 2696 మలేరియా కేసులు, ఈ ఏడాది మొదటి ఆరు మాసాల్లో 4536 కేసులు నమో దు అయ్యాయని చెప్పారు. మలేరియా ప్రభావిత ప్రాం తాలకు త్వరలో మెడికేటెడ్ దోమ తెరలను అందించేం దుకు కృషి జరుగుతుందని వెల్లడించారు. అంతకు ముందు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ స్వర్ణాంధ్ర పీ-4కార్యక్రమం అమలు కు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో సాంఘిక, గిరిజన సంక్షేమశాఖల కార్య దర్శి ఎంఎం నాయక్, ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్‌జైన్,ప్రణాళికాశాఖ జేఎస్ అనంతశంకర్ పాల్గొ న్నారు. వర్చువల్‌గా ఐపీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ప్రశాంతి నిలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

**- సీఎం చంద్రబాబుతో కలిసి భగవాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న మంత్రి**

పుట్టపర్తి (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 2.0 అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని సందర్శించారు. సాయికుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని ప్రార్థనలు చేశారు. అనంతరం ఓంకార్ మందిరంలో కొద్దిసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్‌తో పాటు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శాంతిభవన్ అతిథిగృహంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.




## మెరుగైన విద్యావ్యవస్థకు లోకేష్ బాటలు

- ప్రతి పాఠశాలలో మౌలికవసతుల కల్పన
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- పీటీఎం 2.0లో 452 సైకిళ్ల పంపిణీ




అద్దంకి(చైతన్యరథం): మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని మేదర మెట్ల జెడ్పీ పాఠశాలలో జరిగిన తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అద్దంకి నియోజకవర్గ విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రెండో దశలో 452 సైకిళ్లను పంపిణీ చేశారు. అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ, సీఎస్ఆర్ నిధులతో వాటిని తయా రు చేయించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విద్యా వ్యవస్థ బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నా రు. తల్లిదండ్రులుగా మీరు పడుతున్న కష్టం మీ పిల్లలకు ఉండరాదనే కూటమి ప్రభుత్వ తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. మొదటిసారి తల్లికి వందనం అందని వారికి ఎందుకు జమ కాలేదో తెలుసుకుని అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు కొరిశ పాడు జెడ్పీ పాఠశాలలో బాల బాలికలకు అదనపు వాష్ రూమ్ లు, రెస్ట్ రూమ్‌తో పాటు అదనపు వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పీటీఎం 2.0 సమావేశం అనంతరం మేదరమెట్ల, సోమవరప్పాడు ఎస్సీ కాలనీలో 25 కుటుంబాలకు శాశ్వత భూ హక్కు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## జగన్‌రెడ్డి ట్రాక్టర్ల బూమరాంగ్

- మామిడి రైతుల పరామర్శ పేరుతో నాటకం
- దండుపాళ్యం బ్యాచ్ డ్రామా బట్టబయలు
- రచ్చ చేయబోయి అడ్డంగా బుక్కయ్యారు
- ఛీకొడుతున్న ప్రజలు.. ఆత్మరక్షణలో వైసీపీ నేతలు

అమరావతి(చైతన్యరథం): దండుపాళ్యం బ్యాచ్ బంగారుపా ళ్యం డ్రామా రివర్స్ అయింది. తాను తీసిన గోతిలో తానే పడింది. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేసి ప్రజల నుంచి ఛీకొట్టిం చుకుని ఆత్మరక్షణలో పడింది. బంగారుపాళ్యంలో జగన్‌రెడ్డి ఆర్గనైజ్ ఈవెంట్ పాలిటిక్స్‌కు ఆధారాలతో తిప్పి కొట్టటంతో కౌంటర్ ఇవ్వలేని స్థితిలో వైసీపీ నేత లు తోక ముడుచుకున్నారు. మామిడికాయలు పారబోసి ప్రజలు, మీడియా అటెన్షన్ తెచ్చుకో వాలన్న వైసీపీ డ్రామా డ్రోన్ విజువల్స్‌లో బట్టబయలు కావడంతో ఆ పార్టీ నేతలు ఇలా బుక్కయ్యామేమిటంటూ ఆత్మరక్షణలో పడ్డారు. వైసీపీ ట్రాక్టర్ల డ్రామా బూమరాంగ్ వీడియో ఆధారాలతో బయటకు రావటంతో ప్రజలు ఆ పార్టీ నేతలను ఛీకొడుతున్నారు. బంగారుపాళ్యంలో జగన్‌రెడ్డి డ్రామాలపై తొలినుంచీ అప్రమత్తం గా వ్యవహరించిన టీడీపీ నాయకులు వారి నాటకాలను బహిర్గ తం చేయటంలో సఫలమ య్యారు. జగన్‌రెడ్డి పర్యటనకు నాలుగు సీమ జిల్లాల నుంచి జనసమీకరణ కోసం నానా తంటా లు పడినా జనం రాకపోవడం, ఇక మామిడిని ట్రాక్టర్లతో తొక్కుడు డ్రామా బట్టబయలు కావడంతో సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఆ పార్టీ ప్రధాన నాయకులు గప్‌చుప్‌గా ఉన్నారు. తొలినుంచీ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్న ఆ పార్టీ తీరును కూటమి ప్రభు త్వం ఎండ గడుతూ వస్తోంది. జగన్ విషప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడు తున్నారు. ఓవరాల్ ఎపిసోడ్‌లో రైతులకు గత ప్రభుత్వంలో మంచి చేయకపోగా వారి ఆత్మహత్యలకు కారణమైన జగన్‌రెడ్డి..నేడు ప్రేమ ఒలకబోస్తూ చేసిన ఈవెంట్ డ్రామాతో బట్టబయలు కావ డంతో రచ్చ చేయబోయి పరువు పోగొట్టుకున్నామన్న భావనలో వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## రైతులే దేశానికి వెన్నెముక

- మహిళలు పేదరికం నుంచి బయటపడి తలెత్తి నిలవాలి
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్
- 53,746 ఎస్‌హెచ్‌జి సభ్యులకు రూ.437 కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాల పంపిణీ




పుట్టపర్తి (చైతన్యరథం): రైతులే దేశానికి బలమని.. మహిళలు పేదరికం నుంచి బయటపడి తలెత్తి నిలబడాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. గురువారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ..రైతులే దేశానికి బలం అన్నారు. అందరికీ ఆహారం అందించే రైతు సమాజం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు.

జిల్లా కలెక్టర్ చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కేంద్రమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ.. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుందన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

మహిళా సంఘాల సాధికారతపై మాట్లాడుతూ.. మన సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతు న్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా, గౌరవంగా జీవిం చేందుకు ముందడుగు వేస్తున్నారు. పేదరికం నుంచి బయటపడుతూ, సమాజంలో తలెత్తి నిలవాలన్న సంక ల్పంతో పని చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన"ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు తాను ప్రాధానత ఇస్తాన న్నారు. రైతుల సేవ చేయడం అంటే తనకు భగవంతుని సేవ లాంటిదేనని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు.

ఈసందర్భంగా పుట్టపర్తి, అనంతపురం.. ఉమ్మడి జిల్లాలకు చెందిన 53,746ఎస్‌హెచ్‌జి సభ్యులకు రూ. 437.09 కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కును అందించారు

అంతకు ముందు పెడబల్లి గ్రామంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందు గా ఎస్‌హెచ్‌జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది

ఈ కార్యక్రమంలో జేసీ అభిషేక్ కుమార్, కేంద్ర రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర సెర్ప్ సీఈఓ వీ కరుణ, ఏపీ అగ్రికల్చర్, మార్కెటింగ్, సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్, డీఆర్డీఏ పీడి నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానాలకు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- గారలో మెగా పేరెంట్ టీచర్ మీట్



గార (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వలసల జిల్లాగా పేరుపడ్డ శ్రీకాకుళం నుంచి ఇకపై ఎవరూ బయటకు వెళ్లకుండా ఇక్కడే పని చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం జిల్లాలోని గార జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పెట్టుబడిదారులు ఆనందంగా ముందుకు రావాలంటే మన దగ్గర నైపుణ్యం ఉన్న మానవ వనరులు అవసరం. పెద్ద అవకాశాలను దక్కించుకోవాలంటే ఉన్నత చదువులు అవసరం అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

### నాన్న చదువుకున్న బడికి రావడం ఆనందంగా ఉంది

మా నాన్న, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ఇదే పాఠశాలలో చదువుకున్నారు.. నేను ఇక్కడికి రావడానికి ఇదే ప్రధాన కారణమని రామ్మోహన్ నాయుడు భావోద్వేగంగా చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్ని రకాల కృషి చేస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని, సౌర విద్యుత్ వ్యవస్థ, ప్రయోగశాలలు, ఆట స్థలాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే కీలకం. అలాంటి రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ చాలా ప్రతిష్టాత్మకంగా భావించి విద్యాశాఖ మంత్రి పదవిని తీసుకున్నారు. పిల్లలు బాగుంటే దేశం బాగుంటుంది. వారే భవిష్యత్తుకు పెట్టుబడి. గత పాలకులు మాత్రం పాఠశాల గోడలపై, పిల్లల పుస్తకాలపై, బ్యాగులపై వారి ఫోటోలు ముద్రించుకొని ఆదర్శాలను తుంగలో తొక్కారని విమర్శించారు. గురుపౌర్ణమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

### 2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం: ఎమ్మెల్యే శంకర్

స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. 2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మెరుగైన సమాజం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల పాత్ర కీలకమని, వీరి ముగ్గురి మధ్య సమన్వయం కోసమే ఈ మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. పిల్లల భవిష్యత్తు ఆశయాలను గుర్తించి వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, షైనింగ్ స్టార్ లాంటి పురస్కారాలు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రపంచానికి అవసరమైన మానవ వనరులను అందించేందుకు ఇప్పటినుంచే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రభుత్వ, ప్రైవేటు అని కాకుండా రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల మందిని ఇందులో భాగస్వామ్యం చేశామని పేర్కొన్నారు.

### తరగతి గదిలో కేంద్ర మంత్రి:

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పదవ తరగతి గదిలో విద్యార్థి గోపీచంద్, అతడి తల్లి హైమావతి, ఉపాధ్యాయుడు తాళ్ల గిరిరాజుతో ముచ్చటించారు. గోపీచంద్ అందజేసిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్‌ను పరిశీలిస్తూ అందులోని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థికి నేషనల్ మెరిట్ అండ్ మీన్స్ స్కాలర్‌షిప్ కింద రూ. 12,000 వచ్చినట్లు తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య.. లీప్ యాప్‌లో విద్యార్థి, ఉపాధ్యాయునికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు. కేంద్ర మంత్రి లీప్ యాప్‌ను పరిశీలించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మావతి పాఠశాల ప్రగతిని వివరించారు. పాఠశాలలో 340 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో 168 మంది బాలురు, 172 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. రాధాకృష్ణ మిషన్ ద్వారా విద్యార్థులందరికీ పుస్తకాలు అందించినట్లు చెప్పారు.

# విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

- పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం
- 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాం
- విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- అందిపుచ్చుకుని బాగా చదివి జీవితంలో స్థిరపడాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



జరుగుమల్లి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంస్కరణలు తీసుకొస్తోందని, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాటశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు (పీటీఎం) నిర్వహించుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం ఉదయం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం, జరుగుమల్లి మండలం కె. బిట్రగుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి డా. స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి డా. స్వామి, విద్యార్థులతో కలసి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని విద్యార్థులు బాగా చదివి జీవితంలో స్థిరపడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, జూనియర్ కాలేజీల్లో మెగా పీటీఎం 2.0ను పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తున్నారు,వారి ప్రవర్తన ఎలా ఉంది, సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారా లేదా.. ఇలా అనేక అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం కల్పించడమే మెగా పీటీఎం లక్ష్యమని, అలాగే తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతీ ఏడాది ఇదేవిధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశం నిర్వహించాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి అన్నారు. రాష్ట్రంలో జరిగిన పేరెంట్-టీచర్ మీట్ కొత్త రికార్డు సృష్టించబోతున్నదన్నారు. విద్యార్థులు,టీచర్లు,తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు.. ఒకే రోజున 2 కోట్ల 28 లక్షల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ మెగా కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకెక్కనున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి తల్లికి వందనం కింద నగదును అందచేశామన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అంబేద్కర్ గురుకులాలు, గిరిజన గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతూ మంచి మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల సహకారంతో ఉచిత ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో ఉచిత ఐఐటీ, నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇస్తామన్నారు. గత సంవత్సరం ఐఐటీలో 65 మంది విద్యార్థులకు, నీట్ లో 50 మంది విద్యార్థులకు సీట్లు లభించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి బాటలు వేస్తోందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కె.బిట్రగుంట కస్తుర్బా బాలికల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఐశ్వర్య, గమనిక, ఆదర్సలను వారి తల్లిదండ్రులను మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు.. ఈ విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతి సదుపాయం లేదని, అలాగే ల్యాబ్ సదుపాయం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ వసతి, ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి డా.స్వామి హామీ ఇచ్చారు.



# వైసీపీ నేత అమర్నాథ్‌రెడ్డి వేధింపులు

- అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు - ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి అనుచరులు తమపై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని అన్నమయ్య జిల్లా రాజంపేట మండలానికి చెందిన ఎస్.పీరయ్య, జి.సుబ్బనర్సయ్య, మేక భాస్కర్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు కొట్టేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు.

- తమ భూమి వెబ్‌ల్యాండ్‌లో కనిపించడం లేదని.. అధికా రులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా తిప్పుకుంటున్నారని నెల్లూ రు జిల్లా కలిగిరి మండలం పెదకొండూరు గ్రామానికి చెందిన యెండ్లూరి గోపి తెలిపారు.
- తాము కొనుగోలు చేసిన భూమిని సర్వే చేసి సరిహద్దులు చూపాలని అధికారులకు అర్జీలు పెట్టినా పట్టించుకోవడం లేదని నెల్లూరు జిల్లా కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామానికి చెందిన పదర్ల తిమోతి వివరించారు. దయ చేసి తమ భూమిని సర్వే చేసేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.
- విజయనగరం మండలం ద్వారపూడి గ్రామం పరిధిలో ఉన్న తమ భూమిని తమకు తెలియకుండా వెబ్ ల్యాండ్‌లో తొలగించి మరొకరికి ఎక్కించారని అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం నర్సీపట్నంకు చెందిన పాకలపాటి వెంకటనరసయ్య ఫిర్యాదు చేశారు.
- గట్టుపల్లి చింతలపాలెం గ్రామంలో మామిడితోట వద్ద కాపలాగా ఉన్న తమపైకి అకారణంగా వచ్చి కులం పేరుతో దూషించి నరసింహారావు, అతని అనుచరులు కొట్టారని తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామా నికి చెందిన వల్లేటి లోవరాజు ఫిర్యాదు చేశారు.



# ఒత్తిడి లేని విద్యా వ్యవస్థకు శ్రీకారం

- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- మెగా పేరెంట్ మీటింగ్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): ప్రజలు, ప్రభుత్వం కలిసి అడుగు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నా రు. నగరంలోని గోపు వెంకట నానారావు మున్సిపల్ హైస్కూల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసుకుని మంచి ఫలితాలని సాధిస్తున్నాం. ఎయిడెడ్ స్కూళ్లను ఆక్రమించుకోవడా నికి జగన్‌రెడ్డి ప్రయత్నిం చాడు. కూటమి వచ్చాక స్కూల్ ఆస్తులను కాపాడేం దుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. పిల్లలకు ఒత్తిడి లేని విద్యా వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసు కున్నాం. స్థలం ఇవ్వ డంతో పాటు అనేక అభివృద్ధి



కార్యక్రమాలకు ఆస్తులు దానం చేసి న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విద్యార్థికి తల్లికి వంద నం పథకం అమలు చేశాం. ప్రైవేట్ స్కూళ్లకు ధీటు గా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతున్నారు. భవిష్యత్తులో క్వాంటం కంప్యూ టింగ్ రంగంలో మన యువతకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర భోజనం చేశారు.

### 16న మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. 30 కంపెనీల ఆధ్వర్యంలో ఈ నెల 16న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ ఎలా ఉంటుందో ఈ నెల 13 నుంచి 15 వరకు నేషనల్ కాలేజీలో శిక్షణఇవ్వనున్నాం. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఎవరైనా రిజిస్టర్ చేసుకోవాలి. అంద రికీ సమయం కేటాయించి ఉద్యోగాలు కల్పించబోతు న్నాం. మేఘా లాంటి పెద్ద కంపెనీలు సైతం రాబోతు న్నాయి. ఆక్వా రంగంలో ఉన్న ప్రసిద్ధ కంపెనీలను కూడా జాబ్‌మేళాకు ఆహ్వానిస్తాం. ఇప్పటికే ర్యాంప్ కార్యక్ర మంలో 800 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిని పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ ఎంఈ, పీఎం విశ్వకర్మ లాంటి పథకాలను సద్విని యోగంచేసుకుంటూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. చిన్న యూనిట్ ఏర్పాటు చేసినప్పటికీ.. తర్వాత తర్వాత మరింతగా విస్తరిం చేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు.

# చంద్రబాబు నాయకత్వంలో ప్రగతి యజ్ఞం

- పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల్లో ఏపీ
- రప్పారెడ్డి కనుసన్నలలో హింసాత్మకం
- రాష్ట్ర ప్రజలు ఈ వైరుధ్యాన్ని గమనించాలి
- అధిక జనాభా అభివృద్ధికి అవరోధం కాదు
- వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

అమరావతి(చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాత“ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ)” రాష్ట్రం పెట్టుబడులకు, వ్యాపార నిర్వహణకు దేశంలో అత్యంత అనువైన నాలుగు రాష్ట్రాల్లో ఒకటిగా నిలి చిందని నివేదిక ఇచ్చిందని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 2025 సంవత్సరానికి ఈఐయూ బుధవా రం విడుదలచేసిన నివేదికలో పెట్టుబడుల ను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్రలతో పోటీపడుతూ అత్యంత ఆకర్షణీయ రాష్ట్రం గా ఉందని వెల్ల డించింది. ఈ గణనీయ మార్పు ముఖ్యమంత్రి ‘బ్రాండ్’ విలువను మరోసారి నిరూపించిందని ఒక ప్రకటన లో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలన పూర్త యిన తరుణంలో ఈ నివేదిక వెల్లడి కావ



డం... గత ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రా న్ని వికాసం వైపు నడిపించడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు కృషికి అద్దం పడు తుందని వివరించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పేరు చెబితే ఆసక్తి కలిగిన పెట్టు బడిదారులు, అప్పటికే రాష్ట్రంలో వ్యాపారా లు నిర్వహిస్తున్న వారు భయంతో పారి పోయారని,ఆ చీకటి రోజులకు భిన్నంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఐటీ మంత్రి లోకేష్ కృషి, దార్శని కతలతో రూ.9లక్షల కోట్లకు పైగా పెట్టు బడులు కేవలం మొదటి ఏడాదిలోనే ఆక ర్షించడం విశేషమని పేర్కొన్నారు.

### తోబుట్టువులపై నీచమైన ధోరణి

నెల్లూరు జిల్లాకు చెందిన ఒక మహిళా ఎమ్మెల్యేపై అదే జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన దారుణమైన వ్యాఖ్య లను జగన్‌రెడ్డి ఖండించకపోవడం వింతే మీ కాదని, మహిళలపై జగన్‌రెడ్డి కున్న సహజ వైఖరి అన్నారు. ఈ మహిళా వ్యతి రేక ధోరణిని ఆడపడుచులంతా గ్రహించా లని కోరారు. రాష్ట్ర వికాసానికి కంకణ బద్ధులైన ముఖ్యమంత్రి ప్రగతి యజ్ఞాన్ని నిర్వహిస్తుంటే దీనికి భిన్నంగా రప్పా... రప్పారెడ్డి అలియాస్ జగన్‌రెడ్డి తన విధ్వం సక యాగాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. బంగారుపాళ్యం లో బుధవారం జగన్‌రెడ్డి చేసిన చేసిన రప్పా విన్యాసాలు దీనికి తాజా ఉదాహరణ అని మంత్రి తెలిపారు. విధ్వంసం, వినాశా లకు రప్పారప్పారెడ్డి అలియాస్ జగన్‌రెడ్డి నిలువెత్తు ప్రతీక అని ఆ దండుపాళ్యం ముఠా క్రీడలతో ప్రజలకు గుర్తు చేశారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయక త్వంలో జరుగుతున్న ప్రగతి యజ్ఞం, జగన్‌రెడ్డి వినాశకర పర్యటనలను విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనించాలని కోరారు.

### అధిక జనాభా అనర్థం కాదు

సరైన విధానాలతో విలువైన మానవ వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలని, అధిక జనాభా అనర్థాలకు కారణమన్న అపోహ వీడాలని అభిప్రాయపడ్డారు. శుక్ర వారంనాడు జరగనున్న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు విద్య, వైద్యం, నైపుణ్య శిక్షణలతో మానవ వనరుల సద్వినియోగంతో రాష్ట్రం లో ప్రగతికి కొత్తబాటలు వేయాలని ముఖ్య మంత్రి పిలుపునిచ్చారని మంత్రి గుర్తు చేశారు. రప్పారప్పారెడ్డి పాలనలో గాడి తప్పిన ఆరోగ్య రంగాన్ని తిరిగి పట్టా లెక్కించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

# ఐఐటీ, నీట్‌కు ఉచిత శిక్షణ

- నారాయణ విద్యాసంస్థల సహకారం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి(చైతన్యరథం): అంబేద్కర్ గురుకులాలు, గిరిజన గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల సహకారంతో ఉచిత ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి నారాయణతో చర్చలు జరిపారు. అనంతరం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఐఐటీ, నీట్‌లో అతికొద్ది మార్కుల తేడాతో ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించలేకపోయిన అంబేద్కర్ గిరిజన గురుకులాలు ఎస్సీ సంక్షేమ వసతిగృహాల 80 మంది విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో సంక్షేమ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామని, విద్యార్థులకు మెటీరియల్, బోధనా సిబ్బందిని నారాయణ విద్యాసంస్థలు ఉచితంగా అందిస్తాయని మంత్రి స్వామి తెలిపారు. పేద విద్యార్థులకు మేలు చేసే ఈ కార్యక్రమానికి ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, సహకరించిన మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభు త్వం పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు.



# మయన్మార్‌లో కుమారులను రక్షించండి

- అక్రమ రవాణాతో బందీలుగా ఉన్నారు
- ఉద్యోగం ఇప్పిస్తామని ఏజెంట్ మోసం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు మహిళ వినతి
- విదేశీ వ్యవహారాల దృష్టికి తీసుకువెళ్లిన పవన్

అమరావతి(చైతన్యరథంం): ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు కలిసి వినతిపత్రం సమర్పించారు.

మయన్మార్ సరిహద్దుల్లో తమ కుమారులు బందీలుగా ఉన్నారని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు.

తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్టు వివరించారు. దీనిపై స్పందించిన పవన్‌కళ్యాణ్ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకు వెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన హామీ ఇచ్చారు.

# జనగణనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదే రోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది.

## విద్యార్థుల భవిష్యత్‌కు అండగా ప్రభుత్వం

**● శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు/పార్వతీపురం (చైతన్యరథం): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు – అధ్యాపకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యంపిసి చదువుకుని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు 967 మార్కులు వచ్చిన కె.రోహిత్ నాయుడును మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూజజజ కె.రోహిత్ నాయుడుకు అమరావతి విట్స్‌లో ఇంజినీరింగ్ సీటు రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి, లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులను అర్థం చేసుకోవాలని, వారు మన కోసం ఎంతో కష్టపడుతున్నారని వారిని బాధ పెట్టకూడదనే పరిపక్వత విద్యార్థులకు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు నమ్మకం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు చాలా ధైర్యవంతులని, చదువులో మేధావులని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విజ్ఞాన వికాసం,పాజిటివ్ ఆలోచనలు, మాట్లాడే విధానం, ఆటపాటలల్లో మంచి అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల, పాఠశాలల్లో అన్ని పరికరాలతో ల్యాబ్స్ ఉన్నాయని,నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పెడుతున్నామని, కళాశాల, పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే పుస్తకాలు,బ్యాగ్,యూనిఫాం, బూట్లు అన్ని ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో క్వాలిఫైడ్ అధ్యాపకులు ఉంటారని వారి సంరక్షణలో ప్రతీ విద్యార్థి ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

## టెక్కలిలో తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సమావేశం



టెక్కలి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సమావేశం (పీటీఎం -2.0) కార్యక్రమాన్ని టెక్కలి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బగాది శేషగిరిరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. మన స్కూలు సమస్యలను టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో జెడ్పీటీసీ పాఠశాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారని, విద్యార్థులు తల కిందకి దించి చదివితే ఆ చదువే మిమ్మల్ని తల ఎత్తుకునేల చేస్తుందని విద్యార్థులు చక్కగా చదివి మంచి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోళ్ల లవకుమార్, మట్ట పురుషోత్తం, మామిడి రాము, బసవల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలో అభివృద్ధి పరవళ్లు : మెట్ల రమణబాబు



అమలాపురం (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా అమలాపురం 4వ వార్డులో పర్యటించిన రమణబాబు, ప్రభుత్వ పథకాలను ఇంటింట ప్రచారం చేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, రూ.10.5 లక్షల కోట్లమేర రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుందని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే పింఛన్లను రూ.3 వేలనుండి రూ.4 వేలకు పెంచారని రమణబాబు గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున అందించామన్నారు. ఇచ్చిన హామీమేరకు దీపం–2 పథకాన్ని అమలు చేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రంగం సిద్ధం చేశారని, ఆగస్ట్ 15నుండి మహిళలకు ఉచిత బస్సు సేవ అమల్లోకి వస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రమణబాబు స్పష్టం చేశారు.

# ఏపీ వ్యాప్తంగా ఇంటింటికీ తొలి అడుగు



భట్టిప్రోలులో వృద్ధుడిని అడిగి సమస్యలు తెలుసుకుంటున్న నక్కా నందబాబు



కొవ్వూరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి



పాణ్యం నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే గౌరు



నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల ఇంటింటి ప్రచారం



శింగనమలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీ శ్రీ



పెదకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



శ్రీశైలం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



ఒంగోలులో ఇంటింటికి ప్రచారం చేస్తున్న నూకసాని బాలాజీ తదితరులు



నిడదవోలులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బూరుగుపల్లి శేషారావు



కాకినాడలో ప్రచారం నిర్వహిస్తున్న జ్యోతుల నెహ్రూ తదితరులు



పార్వతీపురంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తోయక



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు



మడకశిరలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలు



ప్రొద్దుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న నంద్యాల కొండారెడ్డి



మంత్రాలయంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన రాఘవేంద్రరెడ్డి



ఉయ్యూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వై.వీ.బి రాజేంద్రప్రసాద్



ఎస్.కోటలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో ప్రచారం

## ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక 39 మరియు 40 డివిజన్లలో పర్యటించారు. 39వ డివిజన్ ఇన్‌ఛార్జ్ యాళ్ల ప్రదీప్, 40వ డివిజన్ ఇంచార్జ్ బుడ్డిగ రవి, నాయకులు కొల్లి నాని, సింహా వెంకటేష్ పర్యవేక్షణలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, పరిశీలకులు బోళ్ల ప్రసాద్, నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, మొకమాటి సత్యనారాయణ తదితర నాయకులతో కలిసి ఆయా డివిజన్లలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల వివరాలు అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశాం

**●ప్రభుత్వ స్కూళ్ల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం ●టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



విజయవాడ (చైతన్యరథం): తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో, సమాజ అంశాలపై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం పీటీఎం 2.0 కార్యక్రమాన్ని రూపొందించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి వేదిక అని కూటమి ప్రభుత్వం భావించిందన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 నిర్వహణకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దేవినేని ఉమా స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా శాఖలో కూటమి ప్రభుత్వం తన మార్కును చాటుతోంది. మెగా పీటీఎం 2.0 వంటి కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తాయి. ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది," అని ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం గురించి మాట్లాడుతూ, "ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబంలోని పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను, ఆకాంక్షలను దేవినేని ఉమాతో పంచుకున్నారు. ఆయన వారిని ప్రోత్సహిస్తూ, విద్యలో నీతి, క్రమశిక్షణ, లక్ష్యసాధన పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. అత్యధిక మార్కులు సాధించిన 2024-25 పూర్వ విద్యార్థులు అహ్మదీ సుల్తానా, శ్రావణి, పరిమళ మరియు వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. సహపంక్తి భోజనం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సామాజిక సమన్వయం ఏర్పడింది.

విరాళం మరియు సమాజ భాగస్వామ్యం

వడ్లమూడి జగన్మోహన్ రావు అందజేసిన రూ.10,000 విరాళం పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడనుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. దేవినేని ఉమా ఈ సందర్భంగా, సమాజంలోని వివిధ వర్గాలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకున్నాం : ఎమ్మెల్యే నసీర్




గుంటూరు (చైతన్యరథం): "మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్" మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక గొప్ప గురువు, ఆ విద్యే విజయానికి గురువు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అంజుమన్ పాఠశాలతోపాటు ఇతర స్కూళ్లలో గురువారం మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ లో నైపుణ్యం సాధించేలా మార్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న ఈ కార్యక్రమాదేశాన్నే ఆకర్షించిందని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి? గొప్ప సాధకులుగా ఎలా తయారవ్వాలి? అనే అంశాలపై మదింపు చేయడమే మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యార్థులకు ఎలాంటి సాయం అవసరమైనా తాను 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. విద్య ద్వారానే జీవితాలు మారతాయని స్పష్టం చేశారు.

**అంజుమన్ పాఠశాల చరిత్రలో తొలిసారి మధ్యాహ్న భోజన పథకం**

అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా మధ్యాహ్న పథకం అమలుకు ఎమ్మెల్యే నసీర్ తీవ్రంగా కృషి చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వ పెద్దల వద్దకు సమస్యను తీసుకెళ్లి సాధించారు. ఈ క్రమంలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఈ పాఠశాలలో మొత్తం 8 వందల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను అందజేశారు. ఈ కిట్లు ద్వారా రూ.2500 విలువ చేసే విద్యా సంబంధిత సామగ్రి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టా బత్తిని చిట్టిబాబు, కార్పొరేటర్లు ఎల్లవుల అశోక్, షేక్ మీరావలి, ఇర్రి ధనలక్ష్మి, అన్వర్, జాబి, బెళ్ళ వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్, మువ్వ శైలజ, మేకల రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ఎనలేని అభివృద్ధి

**● జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): విద్యకు మించిన ఆస్తి లేదని విద్య ద్వారా ఎనలేని అభివృద్ధి సాధించవచ్చుని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈసందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యకు ధనిక, పేద తేడా ఉండదని ఎవరైతే సక్రమ మార్గంలో పయనిస్తూ విద్యను అభ్యసిస్తారో వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారు అని నేను ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం విద్య వలనే అని అన్నారు. విద్యతోపాటు సరైన నడవడిక చాలా అవసరమని నేడు సమాజంలో యువత కొంతమంది చెడు వ్యాసనాల బారిన పడుతున్నారని, విద్యార్థులంతా అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గత విద్యా సంవత్సరం 500 మార్కులకు పైగా సాధించిన 15 మంది విద్యార్థులను డీఎస్పీ రవిచంద్ర సత్కరించారు.

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాం చంద్రశేషు మాట్లాడుతూ... ఈ పేరెంట్స్ టీచర్స్ సమావేశం గిన్నిస్ రికార్డ్ సృష్టించే విధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా జరిగింది అని అన్నారు. విద్యా రంగంలో లోకేష్ ఆధ్వర్యంలో 67 లక్షల మందికి పైగా తల్లికి వందనం డబ్బులు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేశారు అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పుస్తకాలు, దుస్తులు, షూస్, బెల్ట్ అన్నీ కూడా మొదటి రోజే అందించారని అన్నారు. విప్లవాత్మకమైన మార్పులతో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తూ అడుగులు ముందుకు వేస్తున్నారు అని అన్నారు. గురువారం దాదాపు 2 కోట్ల మందితో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చారిత్రకమని, ఈ పాఠశాలకు ఎలాంటి అవసరాలు కావాల్సినా ప్రభుత్వం ద్వారా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలి

**● పామర్రు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కుమార్ రాజా**



పామర్రు (చైతన్యరథం): ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే లక్ష్యంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, చినపులిపాక గ్రామాల్లో ఉత్సాహంగా సాగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో గురువారం నియోజకవర్గ పరిశీలకులు మంతెన వెంకట సత్యనారాయణరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జ్‌లు ప్రతి బూత్‌లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు.

## చదువును మించిన ఆస్తి లేదు : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు. డబ్బు ఆస్తులు శాశ్వతం కాదని విద్యే శాశ్వతమని ఆయన తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడం వలన అది జీవితాంతం తోడుగా ఉంటుందన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో పండుగలా పీటీఎం

● స్థానిక పాఠశాలల్లో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించిన నేతలు




మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు జరుగుతుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం వీవర్స్ కాలనీలోని ఎంటీఎంసీ హైస్కూలులో "మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్" ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ చైర్మన్ వంగర హనుమాన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వారి పిల్లల చదువు క్రమశిక్షణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఇదే మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.

తాడేపల్లి మండల పరిధిలోని గుండిమెడ గ్రామంలోని పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు అనుమోలు ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్ చేపట్టిన ఈయజ్ఞంలో తాము సైతం పాలుపంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నామని దాతలు, ప్రముఖులు సంతోషం వ్యక్తం చేశారు.

తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని గాదె రామయ్య సీతారావమ్మా జడ్.పి హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నేడు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా టీడీపీ నాయకులు జొన్న శ్రీనివాసరావు పరీక్ష పాడ్లు, పెన్నులు అందజేశారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్‌లో గురువారం జరిగిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను నారా లోకేష్ ఏరికోరి తీసుకున్నారని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి నారా లోకేష్ ఆ కుటుంబాల్లో వెలుగులు నింపారని, ప్రతి ఒక్కరూ చదుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని నారా లోకేష్ అందరికీ వర్తింపచేశారన్నారు.

మంగళగిరి మండలం చినకాకాని గ్రామం ముప్పవరపు సరోజనమ్మ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు టీచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు నారా లోకేష్ పంపిన నోట్ బుక్స్‌ను అందించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, నామతోటి రాంబాబు, కాసరనేని అంకినీడు టీచర్లు మాధవి, శివనాగేశ్వరరావు పలువురు గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు వినయం.. విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ : ప్రత్తిపాటి పుల్లారావు

- విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రభుత్వం తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టింది
- రాష్ట్ర విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నదే లోకేశ్ లక్ష్యం
- గణపవరం జడ్పీ హైస్కూల్, శ్రీ శారదా హైస్కూల్లో పేరెంట్స్ - టీచర్స్ మెగా మీట్



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్న సదుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తోందని, నూతన విద్యాప్రమాణాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విద్య ఒక్కటే ముఖ్యం కాదని.. వినయం విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ హైస్కూల్, పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన పేరెంట్స్ – టీచర్స్ మెగా మీట్ (తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం)లో పాల్గొన్నారు.

**విద్యార్థులు.. తల్లిదండ్రులకు తల్లికివందనం గురించి వివరించిన ప్రత్తిపాటి**

తొలుత గణపవరం జడ్పీ హైస్కూల్‌కు వెళ్లిన ఆయన అక్కడ దాతల సహకారంతో రూ.35లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థు..తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశంపై ప్రభుత్వ పనితీరు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేపట్టిన సంస్కరణలపై చర్చించారు. తల్లికి వందనం సాయంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ పథకం యొక్క లక్ష్యాన్ని వారికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై నుంచి విద్యార్థులు...తల్లిదండ్రులు... గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**రాష్ట్ర విద్యార్థుల్ని ఉన్నత స్థానాల్లో ఉండాలన్నదే లోకేశ్ లక్ష్యం**

ఏపీ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా ఉన్నతంగా రాణించి, మంచి గుర్తింపు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్న సదాశయంతో లోకేశ్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గురుపౌర్ణమి నాడు విద్యార్థులు.. గురువులు, తల్లిదండ్రుల్ని పూజించి వారి గొప్పతనం తెలుసుకోవాలన్న మంచి ఆలోచనతోనే లోకేశ్ ఈ కార్యక్రమం చేపట్టాడన్నారు. తమ బిడ్డలకు మంచి భవిష్యత్ అందించాలనే సదుద్దేశంతో తల్లిదండ్రులు నాణ్యమైన విద్యకోసం వేలు..లక్షలు ఖర్చుచేస్తూ ఆర్థికంగా ఇబ్బందులపాలవుతున్నారని, వారి కష్టం గమనించే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ప్రవేశపెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక సమస్యలకు కాస్త అయినా అండగా నిలవాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.13వేల ఆర్థిక సాయాన్ని తల్లులకు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. బిడ్డల కడుపు నింపడం కోసం తల్లిదండ్రులు ఇబ్బందిపడకూడదని నాణ్యమైన భోజనాన్ని కూడా ప్రభుత్వమే అందిస్తోందన్నారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల కష్టంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకొని పేరుప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు.

# విజయవాడ సుందరమ్మ మహిళా కళాశాలలో పీటీఎం

● ముఖ్య అతిథిగా హాజరైన దూండీ రాకేష్




విజయవాడ (చైతన్యరథం): సుందరమ్మ మహిళా కళాశాలలో జరిగిన మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్, చైర్మన్ దూండీ రాకేష్ పాల్గొన్నారు. కళాశాలలో మహిళలు మంచి నీటి కోసం వాటర్ ట్యాంకుల వద్దకు, మున్సిపాలిటీ వాటర్ వేన్ల వద్దకు, చుట్టుప్రక్కల కుళాయిల వద్దకు పరుగులు తీయాల్సిన పరిస్థితిలను చూసి వీలైనంత తక్కువ సమయంలోనే గవర్నమెంట్ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని, లేనిపక్షంలో తన సొంత నిధులతో మంచినీటి బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గ్రేసమ్మ, ఇతర అధ్యాపకులు, విద్యార్థినుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆలోచనలతో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

● మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): నారా లోకేష్ ఆలోచనలతో విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం అరండల్ పేట సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, సృజనాత్మకత పెంచడానికి ఎనలేని కృషి చేస్తున్నారని, గతంలో పేరెంట్స్ మీటింగ్ ప్రైవేట్ పాఠశాలలో మాత్రమే జరిగేవి, వాటికి ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం ఇదే ప్రథమమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి పరీక్షలు పూర్తి చేసిందని తెలిపారు. పేరెంట్ – టీచర్స్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించటం ఒక చరిత్ర అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థులకు కిట్లను పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 13వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వము నాసిరక దుస్తులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవల్లి, రావెల వెంకటయ్య, వకుళ దేవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరాల్లో చీఫ్ విప్ జీవీ పూజలు



వినుకొండ (చైతన్యరథం): గురువారం రోజున పవిత్ర గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణం సాయిబాబా మందిరాల్లో మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్, నరసరావుపేట రోడ్డులోని ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదపారాయణులు, ఆశీర్వచ నాలు అందించారు., భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మహోత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా గురువులకు, ఆధ్యాత్మిక మార్గదర్శకులకు భక్తులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు "గురువారమే గురుపౌర్ణమి రావడం శుభసంకేతం అన్నారు. ఈ పవిత్రదినాన సాయిబాబా ఆశీస్సులు తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతానం చదువుల్లో రాణించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, సమయానికి వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు, ఆదాయం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు.

# నిరీక్షణకు తగిన న్యాయం... రూ.180 కోట్లు జాతీయ ఉపాధి హామీ నరేగా పెండింగ్ బిల్లులు విడుదల

- **2014 - 19 జరిగిన వర్కులకు గాను కేంద్రం విడుదల**
- **నెల రోజుల్లో మెటీరియల్ సప్లయర్స్ కు అందించే అవకాశం**
- **పారని వైసీపీ పన్నాగాలు**



డిల్లీ / గుంటూరు (చైతన్యరథం): 'ఏపీలో చిన్న చిన్న వర్క్‌లు చేసిన మెటీరియల్ సప్లయర్స్‌కు శుభవార్త. 2014 - 19 సమయంలో జాతీయ ఉపాధి హామీ పనుల కింద రాష్ట్రంలో జరిగిన పలు వర్కులు నిమిత్తం రూ.180 కోట్లను కేంద్ర ప్రభుత్వం నేడు విడుదల చేసింది. జరిగిన పనులను జరగలేదంటూ వైసీపీ గడిచిన ఐదేళ్లలో ఆ బిల్లులను తొక్కి పెట్టినప్పటికీ మెటీరియల్ సప్లయర్లకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసింది. కక్ష సాధింపులు ఎల్లకాలం చెల్లవని మరోసారి రుజువైంది." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. 2019లో నరేగా (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) కింద చిన్న స్థాయి మెటీరియల్ సప్లయర్స్ చేపట్టిన రూ.250-300 కోట్ల పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంలో ఎట్టకేలకు న్యాయం జరిగింది. అప్పటి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ పనులపై కక్ష సాధింపు ధోరణి అవలంబించి, వాటిని పూర్తిగా మూసివేసిన విషయం విదితమే. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ మార్పులతో పాటు, సప్లయర్ల బిల్లులు మొత్తం ఆపివేయడం జరిగింది. గత 6 సంవత్సరాలుగా వీరికి ఒక్క పైసా బిల్లులు కూడా చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తరువాత, కేంద్ర, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయం జరిగి, పాత సాఫ్ట్‌వేర్‌ను తిరిగి అమలులోకి తీసుకురావడంతో పాటు, 4.3 లక్షల వర్కుల్లో 3.5 లక్షల వర్కులను తిరిగి ఓపెన్ చేయగలిగాం. మిగిలిన వర్కుల్లోని సాంకేతిక సమస్యలను పరిశీలించి పరిష్కరించడంపై చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు రూ.180 కోట్ల పెండింగ్ బిల్లులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన మ్యాచింగ్ ఫండ్స్ కేటాయించి, వచ్చే 30 రోజుల్లోగా అన్ని బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించేలా రూరల్ డెవలప్‌మెంట్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు మంత్రి వర్గస్థాయిలో జరిగిన సమీక్షలో నిర్ణయం తీసుకున్నాం. ఈ కీలక నిర్ణయం ద్వారా దాదాపు 3.5 లక్షల మంది చిన్న మెటీరియల్ సప్లయర్లకు - వారి వర్క్ పరిమాణాన్ని బట్టి రూ.5 లక్షలు, రూ.10 లక్షలు, రూ.15 లక్షల వరకు పెండింగ్ బిల్లులు విడుదల కానున్నాయి. గత ప్రభుత్వం చేపట్టిన కక్ష సాధింపు ధోరణికి ఇది సరైన ధర్మమైన సమాధానం. ప్రజలపట్ల న్యాయంగా వ్యవహరించే ప్రభుత్వం ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుంది అనే నిజాన్ని మరోసారి ప్రజలకు చాటిచెప్పిన రోజుగా ఇది నిలిచిపోతుంది." అని పెమ్మసాని పేర్కొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యం : పరిటాల శ్రీరాం

ధర్మవరం (చైతన్యరథం): మాతృదేవోభవా, పితృదేవోభవా, ఆచార్యదేవోభవా అని పలికే ముగ్గురు దేవుళ్లను ఒక్క చోట చేర్చాలా మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించే ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు అంటూ.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఉన్న మోడల్ స్కూల్లో జరిగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఆప్యాయంగా పలకరించారు. స్వయంగా తల్లిదండ్రులకు పాదపూజ చేసే కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. అలాగే పాఠశాలలో తరగతి గదులన్నీ పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడ సౌకర్యాల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సిఐ నాగేంద్రప్రసాద్, ఎంఈఓ ఇతర టిడిపి నాయకులు స్థానిక పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా మన భవిష్యత్తు గురించి ఆలోచించేది, మనం బాగుండాలని కోరుకునేది, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. ఒకప్పుడు పాఠశాలకు వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్లే వారని.. కానీ ఇప్పుడు మన వద్దకే పాఠశాలలు వచ్చాయన్నారు. ఈ జనరేషన్‌లో పుట్టడం ఒక అదృష్టంగా భావించాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని ఉన్నత శిఖరాలు చేర్చేందుకు చాలా కష్టపడుతుంటారని... అయితే వారు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఇతర ఉన్నతరంగాల్లో ఉండటం కంటే.. మంచి విలువలతో కూడిన మానవత్వం కలిగిన మనుషులుగా సమాజంలో ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. విలువలు లేని విద్య సమాజానికి మంచిది కాదన్నారు.



# ప్రభుత్వ విద్యారంగంలో కొత్తచరిత్ర

**●చిన్నారుల బంగారు భవితను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులదీ కీలకపాత్ర : సోమిరెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. చిన్నారులు మల్లిక వర్షిత (7వ తరగతి, ఇందిరమ్మ కాలనీ, ముత్తుకూరు) చింతకుంట వేణేంద్ర (8వ తరగతి, వీరంపల్లి)ను సోమిరెడ్డి ఫౌండేషన్ దత్తత తీసుకుంటున్నట్లు సోమిరెడ్డి వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ స్కూలును మోడల్ హైస్కూలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, కలెక్టర్ ఆనంద్‌తో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సహకారంతో హైస్కూలును అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. హైస్కూలులో కంప్యూటర్ ల్యాబ్‌కు రూ.10 లక్షలు సీఎస్ఆర్ నిధులతో 20 కంప్యూటర్లు అందజేసిన కెనరా బ్యాంకు ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. డిజిటల్ రూమ్ ఏర్పాటుకు సినీనటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మి ముందుకు రావడం శుభపరిణామని, సీఎస్ఆర్ నిధులు అందించే అవకాశం ఉన్న వారితో పాటు ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరూ గిరిజన కాలనీలను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ముత్తుకూరు, టీపీ గూడూరు, వెంకటాచలం మండలాల్లో అత్యంత దయనీయ స్థితిలో 10 గిరిజన కాలనీలను గుర్తించామని, పామాయిల్ ఫ్యాక్టరీలతో పాటు ఇతర పరిశ్రమల సహకారంతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఆ గిరిజన కాలనీల్లో తాగునీరు, సోలార్ పవర్, విద్యావసతులు తదితర సౌకర్యాలు కల్పించబోతున్నామని, నియోజకవర్గంలో రూ.6.15 కోట్లతో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు 22149 మంది విద్యార్థులకు అందజేశామని, తల్లికి వందనం పథకంలో భాగంగా 32606 మంది విద్యార్థులకు రూ.48.90 కోట్లు అందించామన్నారు. పథకాలకు కూడా జగనన్న, రాజన్న తరహాలో కాకుండా ఆదర్శప్రాయుల పేర్లను పెట్టి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నాన్ని మా ప్రభుత్వం చేస్తోందని అందులో భాగంగానే విద్యామిత్ర కిట్ల పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణ, మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు.

**రాష్ట్రాన్ని నాశనం చేయడమే జగన్ లక్ష్యం**

'రాష్ట్రం అప్రదిష్టపాలు కావాలి.. ప్రజలు అశాంతిగా ఉండాలి.. అప్పుడు వైసీపీ అధికారంలోకి రావాలి.. ఇవే వారి ఆలోచనలు' అని మంత్రి సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకుడంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం ఏమి చేయగలమోనని తపించాలి... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగించాలి. కానీ వైసీపీ నేతల ధోరణి వింతగా ఉంది. అధికారంలో ఉన్నప్పుడు అడ్డంగా దోచుకోవడం, అధికారం కోల్పోయాక మంచి పనులకు అవరోధాలు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారు. జగన్‌రెడ్డి స్టేట్మెంట్లు, సాక్షిలో వార్తలు చూసినా రాష్ట్రం నాశనమైపోవాలనే వారి దుర్బుద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ పాలనలో జరిగిన మద్యం స్కామ్ దేశంలోనే ప్రకంపనలు సృష్టిస్తోంది.. మైనింగ్ స్కాములూ అంతే దోపిడీకి కాదేది అనర్హమంటూ ఐదేళ్లు చెలరేగిపోయారు. ఐదేళ్లు అరాచకాలు..దోపిడీలు, కక్షసాధింపులకు పరిమితమయ్యారని సోమిరెడ్డి ఫైర్ అయ్యారు.

# ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ఏడాది కూటమి పాలన

- **దర్శి మండలంలో ఎంపీ మాగంటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): మండలంలోని చౌటపాలెం గ్రామంలో.. తదుపరి సామంతాపూడి గ్రామంలో గురువారం సాయంత్రం గడపగడపకు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డితో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. వారితో పాటు టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ... ఏడాది పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఆనందంగా ఉన్నారని ప్రతి గడపలో మేము చూస్తున్నామన్నారు. ప్రజల సంతోషమే మన ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో ఏడాది కూటమి పాలనలో దర్శి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లగలుగుతున్నామన్నారు. గత ఐదేళ్లు నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళగలుగుతున్నామన్నారు. దాదాపు 100 కోట్లకు పైగా పనులు జరుగుతున్నాయని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన కూటమి పాలన జరుగుతుందని ఆమె వివరించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా మన ప్రభుత్వ నడుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... దర్శి ప్రాంతా అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని లక్ష్మీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మన ఏడాది కూటమిపాలనలో గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి జరిగిందని ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని మాగుంట శ్రీనివాసరెడ్డి వివరించారు.

# విద్యారంగంలో విశేష సంస్కరణలు

## : సోమిరెడ్డి రాజగోపాల్



సర్వేపల్లి (చైతన్యరథం): ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేటుకు మించి విద్యాబోధన జరుగుతుందని, పేద బిడ్డల బంగారు భవితను తీర్చిదిద్దడమే లక్ష్యంగా నారా లోకేష్ అన్న నిర్ణయాలు తీసుకుంటున్నారని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి శృతి వ్యాఖ్యానించారు. గురువారం మెగా పీటీఎంలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను పరిశీలించడంతో పాటు నూతనంగా తెచ్చిన మార్పులు చూసి సంతోషంగా వ్యక్తం చేశారు. కార్పొరేటు స్కూళ్లను తలదన్నేలా ప్రభుత్వ స్కూళ్లకు విద్యాబోధనకు చర్యలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ బాబుకు ధన్యవాదములు తెలియజేశారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అందుకే నిన్ను ప్రజలు తొక్కేశారు

●వైసీపీ నాయకుడు జగన్‌పై మంత్రి సవిత ఫైర్



పెనుకొండ (చైతన్యరథం): జగన్ రెడ్డికి కారు కింద కార్యకర్తలను, రైతు పండించిన పంటను తొక్కించడం అలవాటైందని, అందుకే ఆయనను ప్రజలు తొక్కేశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఫైరయ్యారు. తన ఉనికి కోసం చిల్లర రాజకీయాలకు, శవ రాజకీయాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. పెనుకొండ పట్టణంలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత గురువారం మాట్లాడారు. జగన్‌కు బాబాయ్ గొడ్డలిపోటు, కోడికత్తి, గులకరాయి వంటి డ్రామాలు ఆడడం అలవాటుగా మారిందని, దీనిలో భాగంగా చిత్తూరులోని బంగారుపాళ్యంలో మామిడి రైతుల పరామర్శ పేరుతో జగన్నాటకమే ఆడాడదని విమర్శించారు. మామిడి రైతులకు జగన్ పరామర్శలో ఒక్క రైతు కూడా లేడని, అందరూ వైసీపీ కార్యకర్తలే, ఆ పార్టీ గుండాలే ఉన్నారని అన్నారు. వైసీపీ నాయకుల నుంచి మామిడి పంటను తీసుకొచ్చి రోడ్డుపై వేసి ట్రాక్టర్లతో తొక్కించారన్నారు. కారు కింద కార్యకర్తలను, రైతు పండించిన పంటను తొక్కొడం జగన్ అలవాటైందన్నారు. అందుకే ప్రజలు కూడా ఆయనను తొక్కేశారని అన్నారు. తోతాపురి మామిడి ధర పడిపోయినా ఏనాడూ జగన్ పట్టించుకోలేదని మంత్రి సవిత తెలిపారు. తోతాపురి మామిడికి మద్దతుకు అదనంగా రూ.4ల చొప్పున సీఎం చంద్రబాబు రూ.260 కోట్లు విడుదల చేశారన్నారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులకు నిధులు మంజూరు చేశారన్నారు. సీఎం చంద్రబాబు... వ్యవసాయానికి, రైతుకు అండగా ఉంటున్నారన్నారు. 5 ఏళ్ల పాలనలో వ్యవసాయాన్ని, రైతులను జగన్ గాలికొదిలేశాడన్నారు.

**ఖబడ్దార్ జగన్...**

తల్లిని,చెల్లిని గౌరవించని వ్యక్తి జగన్ అని, ఆయన రాష్ట్రంలో ఇతర మహిళలను ఏం గౌరవిస్తాడని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ నాయకులు, జగన్ మహిళలను కించపరుచుతున్నారన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి సభ్య సమాజం సిగ్గుపడేలా అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. 'ఖబడ్దార్ జగన్... ఇప్పటికైనా మహిళల పట్ల తీరు మార్చుకోపోతే నువ్వు, వైసీపీ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని మంత్రి సవిత హెచ్చరించారు.

# బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి

- చదివే బాధ్యత మీది.. ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది
- ఆడపిల్లల జోలికి వస్తే తిరగబడండి.. అండగా నేనుంటాను
- రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన మెగా పీటీఎంలో పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): ప్రైవేటు పాఠశాల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.. వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ.మోడల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. రామగిరి మోడల్ స్కూల్‌లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్‌లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్నీ ఉత్సాహపరిచారు. పాఠశాల, కళాశాల టాపర్స్‌కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో క్రమశిక్షణ తక్కువగా ఉందని.. ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.. పట్టించుకోలేదన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.. ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా కొందరు హాజరు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0)లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై, వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో పయ్యావుల ఆత్మీయంగా మాట్లాడిన ఆయన... ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేశామన్నారు. ఒక్క మార్కు తక్కువ వస్తే విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని... ఇలా చేయడం తప్పని.. పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా లబ్ది పొందిన తల్లులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పీటీఎం అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మన పిల్లలు చదువులో ఉత్తమంగా రాణించాలంటే పాఠశాల – ఇల్లు మధ్య సహకారం తప్పనిసరి అని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలన్నదే మా సంకల్పం

● శింగనమల నియోజకవర్గంలో పీటీఎం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణీ శ్రీ



శింగనమల (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పేందుకు మెగా పీ.టీ.యం. కార్యక్రమం నిర్వహించడంతో ప్రాథమిక పాఠశాల నుండి జూనియర్ కళాశాలల వరకు కూటమి ప్రభుత్వంలో పండుగ వాతావరణం నెలకొందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఒక్కరోజు సమయం కేటాయించి, ఉపాధ్యాయులతో పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న పలు విషయాలు తెలిపి, సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. నార్పల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల యందు మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌లో ఆర్.డి.ఓ. కేశవనాయుడుతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కళాశాల ప్రహరీ గోడ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తేవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిబిడ్డ విద్యాభ్యాసం చేయుటకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం ఆర్థిక సహాయం తల్లి బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగింది. వసతి గృహాలు, పాఠశాల, కళాశాలలకు సన్న బియ్యం సరఫరా చేసి, నాణ్యమైన ఆహారాన్ని శ్రీమతి డొక్కా సీతమ్మ పేరు మీద భోజన పథకం అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. అనంతరం చదువులో మరియు తల్లికి వందనం మీద వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం కింద విద్యార్థులతోకలిసి భోజనం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు వస్తాయి : ఎమ్మెల్యే దగ్గుబాటి


- నాశనమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ గాడిలో పెట్టారు
- మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు–ఉపాధ్యాయులు మధ్య మంచి సమాచారం సంబంధాలు ఉండాలని అందుకోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయల మున్సిపల్ హై స్కూల్, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి వారి మార్కులను ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులకు మార్కులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. వచ్చే ఏడాదికి పిల్లలు మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులను కూడా అందజేశారు. వాటి ఉద్దేశం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల చేత తల్లుల పాదాలకు పుష్పాలు సమర్పించి పాదాభివందనం చేయించారు. శ్రీ కృష్ణదేవరాయ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్‌ను సొంత ఖర్చులతో నిర్మిస్తామని హామీతో పాటు జూనియర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ కావాలని కోరగా కచ్చితంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాంపౌండ్ వాల్ లేదని చెప్పగా.. ఇందుకోసం నిధులు తెస్తామని చెప్పారు. ప్రతి పాఠశాలలో సైనింగ్ స్టార్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

# పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక చేయూతనివ్వాలని : పల్లె సింధూరారెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు విడుదల చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి సీఎం చంద్రబాబునాయుడుని ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువులో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పీటీఎం–2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రిని పుట్టపర్తి సత్యసాయి ఎయిర్ పోర్ట్‌లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి ప్రత్యేకంగా కలిసి విన్నవించారు. ఈ నవంబర్ 23న జరిగే సత్య సాయిబాబా 100వ శతజయంతి రాష్ట్ర పండుగ సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు.




## ఉత్తరాదిలో భూప్రకంపనలు
### భయంతో వణికిన ప్రజలు

న్యూఢిల్లీ: ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ ఎన్సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. ఉదయం 9.04గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.4గా నమోదైంది.

హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3కిలో మీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది.

గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులుతీశారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీచేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్టులకు బదులుగా మెట్లు దిగి కిందకురావాలని సూచించింది. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీవర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

### తండ్రయి నెల రోజులు కూడా కాకముందే..
## విమాన ప్రమాదంలో పైలట్ దుర్మరణం




రోహతక్: తండ్రయి నెలరోజులు కూడా కాకముందే ఆ పైలట్‌ను విమాన ప్రమాదం పొట్టనబెట్టుకుంది. రాజస్థాన్‌లోని చురూ జిల్లాలో బుధవారం జాగ్వార్ శిక్షణ విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. వారిలో స్క్వాడ్రన్ లీడర్ లోకేందర్ సింగ్ నెలరోజుల క్రితమే తండ్రయ్యారు. జూన్ 10న ఆయన భార్య ఒక మగబిడ్డకు జన్మనిచ్చారు. పుట్టింట్లోనే ఉన్న ఆమె భర్త మరణవార్త విని తీవ్ర విచారంలో మునిగిపోయారు.

హరియాణాలోని రోహతక్‌కు చెందిన లోకేందర్ సింగ్(31) 2016లో వాయుసేనలో చేరారు. కొవిడ్ సమయంలో ఆయనకు వివాహం జరిగింది. బిడ్డ పుట్టడంతో ఇటీవల సెలవులపై వెళ్లిన ఆయన జూన్ 30న తిరిగి విధుల్లోచేరారు. ఇంతలోనే ఈ విషాదం చోటు చేసుకుంది. సింగ్‌కు ఒక సోదరుడు, సోదరి ఉన్నారు. ఇక రొటీన్ ట్రైనింగ్‌మిషన్‌లో భాగంగా విధుల్లోకి వెళ్లడానికి ముందుసింగ్ తనతండ్రితో మాట్లాడారు కూడా. ఈ విషయాన్ని చెబుతూ ఆయన విలపించారు. తన కుమారుడు చదువుల్లో చురుగ్గా ఉండేవాడని, కలగన్నట్టుగానే ఐఏఎఫ్ పైలట్ అయ్యాడని గుర్తుచేసుకున్నారు. కాగా..బుధవారం సూరజ్‌గఢ్ వైమానికస్థావరం నుంచి టేకాఫ్ అయిన ఐఏఎఫ్ ఫైటర్ జెట్ మధ్యాహ్నం 1.25 గంటల సమయంలో రత్నగఢ్ ప్రాంతంలోని భానూదా గ్రామంలో కూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శకలాల కింద మృతదేహాలను గుర్తించారు. మృతిచెందిన మరో పైలట్ పేరు రిషి రాజ్‌సింగ్ (23). ఆయనది రాజస్థాన్. ఈ జాగ్వార్ యుద్ధ విమానాలను భారత వాయుసేనలోకి 1979లో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కేవలం మన దేశంలోనే వీటిసేవలు కొనసాగుతున్నాయి. బ్రిటన్, ఫ్రాన్స్,ఈక్వెడార్, నైజీరియా, ఒమన్ వంటి దేశాలు కొన్నేళ్ల క్రితమేవాటి సేవలను ఉపసంహరించుకున్నాయి. ఐఏఎఫ్ కూడా పాతరకాలకు చెందిన జాగ్వార్ మోడళ్లను దశలవారీగా వెనక్కి తీసుకోవాలని యోచిస్తోంది. అయితే తేజస్, రఫేల్ వంటి ఇతర యుద్ధ విమానాల డెలివరీల్లో ఆలస్యంకారణంగా వీటిని ఇంకా కొన సాగించాల్సి వస్తోంది.

# ఆధార్‌నూ పరిగణలోకి తీసుకోవాలి

- **బీహార్ ఓటర్ జాబితా సవరణపై ఈసీకి సుప్రీం సూచన**
- **స్టే ఇచ్చేందుకు నిరాకరణ**

న్యూఢిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు గురువారం సుప్రీంకోర్టు అనుమతించింది. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

ఓటర్ వెరిఫికేషన్ కోసం పరిశీలించాలను కుంటున్న 11 పత్రాల్లో ఆధార్, ఓటర్ ఐడీ కార్డులను చేర్చకపోవడం వివాదాస్పదమైంది. ఎన్నికల సంఘం (ఈసీ) ప్రస్తావించిన ఆ పత్రాలు సమగ్రంగా లేవని తాజాగా అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను పరిగణనలోకి తీసుకోవడం న్యాయబద్ధమైందని మా అభిప్రాయం. వాటిని పరిగణించాలా.. లేదా.. అన్నది ఎన్నికల సంఘమే నిర్ణయించాలి. ఒకవేళ తీసుకోకపోతే అందుకు గల కారణాలను వెల్లడించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈసీని అనుమానించడానికి ఏమీలేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉందని వ్యాఖ్యానించింది. అలాగే తదుపరి విచారణను జులై 28కి వాయిదా వేసింది. జులై 21కి కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ఈసీని ఆదేశించింది.



ఇదే అంశంపై జరిగిన విచారణలో కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పు లేదు. అయితే.. ఇక్కడ సమస్యంతా చేపడుతున్న సమయం.. దాని చెల్లుబాటు గురించే. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వ్యక్తి ఓటును కోల్పోతే.. దాని గురించి అడిగేందుకు సదరు వ్యక్తికి సమయం ఉండదు. ఆ సవరించిన జాబితాను సవాలు చేసేందుకు వీలు ఉండదు. అలాగే ఈ ప్రక్రియ నిర్వహించడానికి ఈసీకి ఉన్న అధికారం.. ఈ సవరణ ప్రక్రియ చెల్లుబాటు.. నిర్వహిస్తున్న సమయంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

దాదాపు 20 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగింది. ఈక్రమంలో మరోసారి సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఎన్నికల సంఘం ఎంచుకున్న సమయంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన బీహార్‌ని తొలుత ఎంచుకోవడం విమర్శలకు తావిస్తోంది.

ముస్లింలు, వలస కార్మికులు, దళితులను ఓటర్ల జాబితా నుంచి మినహాయించేందుకే కేంద్రం కనుసన్నల్లో ఈసీఐ ఈవ్యూహాన్ని అమలు చేస్తోందని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ ఆరోపిస్తోంది. ఈసీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పలు పార్టీలు, అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా విచారణ జరిగింది.

# ఐదేళ్లు నేనే కర్ణాటక ముఖ్యమంత్రి
### - సిద్ధరామయ్య స్పష్టీకరణ

బెంగళూరు: కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు గురువారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు.. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు.. అని స్వయంగా డీకే చేసిన వ్యాఖ్యలను సిద్ధరామయ్య గుర్తుచేశారు.

నాయకత్వం మార్పుపై పార్టీ హైకమాండ్ ఎలాంటి చర్చ జరపలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. ముఖ్యమంత్రి పదవిని రెండున్నర సంవత్సరాల పాటు పంచుకునే అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలు చేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ పరిశీలకుడు రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతుగా కొందరు ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని సిద్ధరామయ్య తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకటి రెండు ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ఈడీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు.



### యెమెన్‌లో కేరళ నర్సుకు మరణశిక్ష..
## నిలిపేయాలంటూ సుప్రీంలో పిటిషన్

న్యూఢిల్లీ: యెమెన్‌లో కేరళ నర్సు మరణ శిక్ష నిలుపుదల కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. మరణ శిక్ష అమలు నిలుపుదలకు కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసుకునేలా ఆదేశాలుజారీ చేయాలంటూ సేవ్ నిమిష ప్రియ యాక్షన్ కౌన్సిల్ అనే సంస్థ సుప్రీంకోర్టులో ఈపిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై ఆనెల 14న విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రకటించింది.



యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిషప్రియకు మరణశిక్ష పడిన సంగతితెలిసిందే. ఈనెల 16న ప్రియకు ఉరిశిక్ష అమలుకానుంది. తెలుస్తోంది. మరణశిక్ష నుంచి నిమిషను రక్షించేందుకు దౌత్య మార్గాన్ని ఉపయోగించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై తదుపరి విచారణ ఈనెల 14న ఉండనున్నట్లు సుప్రీం కోర్టు తెలపగా.. 16న మరణ శిక్ష అమలు నేపథ్యంలో దౌత్య చర్చలకు కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని, అంత తక్కువ సమయంలో చర్చలు ప్రభావం చూపకపోవచ్చని సీనియర్ న్యాయవాది రాజేంత్ బసంత్ పేర్కొన్నారు. కాబట్టిత్వరగా విచారణ జరపాలని కోరారు. ఈసందర్భంగా షరియత్ చట్టం ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లిస్తే నిమిషను విడుదల చేయవచ్చనే విషయాన్ని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష.. నర్సు కోర్సుపూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ కు వెళ్లారు. 2011లో వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓక్లినిక్ తెరవాలనుకొన్నారు. యెమెన్ చట్టాల ప్రకారం.. ఆదేశానికి చెందిన తలాల్ అదిబ్ మెహదీని ఆమె వ్యాపార భాగస్వామిగా చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి అల్ అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ప్రారంభించగా.. అది కొంతకాలం సజావుగా సాగింది. తరువాతి కాలంలో నిమిష భర్త, కుమార్తె కేరళకు వెళ్లిపోయారు. అప్పటి నుండి నిమిష ప్రియకు మెహదీ నుంచి వేధింపులు మొదలయ్యాయి. 2017లో అక్కడినుంచి పారిపోయేందుకు ఆమె ప్రయత్నించింది. ఆమె పాస్‌పోర్టు మెహదీ వద్ద ఉండటంతో.. అతడికి మత్తుమందు ఇచ్చి, తన పాస్‌పోర్టు లాక్కోవాలని భావించింది. ఈ ప్రయత్నంలో మత్తుమందు మోతాదు ఎక్కువకావడంతో మెహదీ చనిపోయాడు. ఈకేసును విచారించిన కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అవి ఫలించలేదు.



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్టు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ గురువారం అభియోగాలు మోపింది. వీటిపై ఆగస్టు 3న విచారణ

# హసీనాపై తీవ్ర నేరాభియోగాలు

**ఆగస్టు 3న విచారణ చేపట్టనున్న ఐసీటీ**

చేపట్టనుంది. "బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జామన్ కాన్ కమల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చౌద్రీ అబ్దుల్లా అల్ మమున్‌పై ఐసీటీ నేరాభియోగాలు మోపింది" అని ప్రాసిక్యూషన్ లాయర్ మీడియాకు వెల్లడించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో జులై-ఆగస్టులో జరిగిన ఉద్యమాన్ని అణచివేసేందుకు ఆమె ప్రయత్నాలు చేసినట్టు ప్రాసిక్యూటర్ వెల్లడించారు. ఉద్యమకారులను భారీ సంఖ్యలో చంపించడం, హింసించడంవంటి నేరాభియోగాలు కూడా ఆమెపై ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ విచారణకు మమున్ మాత్రమే వ్యక్తిగతంగా హాజరుకానున్నారు. ఉద్యమకారులను అణచివేయమని హసీనా ఆదేశిస్తున్నట్టు చెబుతున్న ఆడియో క్లిప్‌ను పశ్చిమ దేశాలకు చెందిన మీడియా సంస్థ వెలుగులోకి తెచ్చింది. సీనియర్ పోలీసు అధికారికి ఈ ఆదేశాలు జారీ చేసినట్టు సదరు సంస్థ పేర్కొంది. గతేడాది ఆగస్టులో జరిగిన విద్యార్థి ఉద్యమం కారణంగా హసీనా ప్రభుత్వం అధికారం కోల్పోయింది. ఆ తర్వాత ఆమె భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందారు.

'మనస్సాక్షితో నిర్ణయం తీసుకోండి'

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి కోరింది. సుదీర్ఘంగా చేస్తున్న అభ్యర్థనపై న్యూఢిల్లీ మనస్సాక్షితో వ్యవహరించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈమేరకు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ పేరుతో ఆయన ప్రెస్ సెక్రటరీ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. "షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నా భారత్ స్పందించడం లేదు. ఈ విషయాన్ని సుదీర్ఘకాలం పొడిగించడం సబబు కాదు. మానవాళిపై నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ రక్షణ కల్పించకూడదు. పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వ్యక్తులను ఏ ప్రాంతీయ బంధం, ఏ రాజకీయ వారసత్వం కాపాడలేదు. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత ఉమ్మడి విలువను భారత్ గౌరవించాలని కోరుతున్నాం" అని యూనస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంతటి శక్తిమంతమైన నాయకులైనా చట్టానికి అతీతం కాదని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని స్పష్టంచేశారు.

# శిక్షణ విమానాలు ఢీ

**మానిటోబాలో భారత సంతతి పైలెట్ దుర్మరణం**





కెనడాలో మానిటోబాలో రెండు శిక్షణ విమానాలు గాల్లోనే ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువ పైలట్లు మృతి చెందారు. ఇందులో ఒకరు భారత సంతతికి చెందిన విద్యార్థి. అతడిని కేరళకు చెందిన శ్రీహరి సుకేశ్‌గా గుర్తించినట్టు టొరంటోలోని భారత కాన్సులేట్ వెల్లడించింది. విద్యార్థి కుటుంబంతో మాట్లాడుతున్నామని, పైలట్ ట్రైనింగ్ స్కూల్‌తోపాటు స్థానిక పోలీసులనుంచి అన్ని వివరాలు సేకరిస్తున్నట్టు వెల్లడించింది. కేరళకు చెందిన శ్రీహరి సుకేశ్ (21), కెనడాకు చెందిన సవన్నా మే రాయ్స్ (20).. మానిటోబా రాష్ట్రంలోని హర్వ్స్ ఎయిర్ పైలట్ ట్రైనింగ్ స్కూల్లో శిక్షణ తీసుకుంటున్నారు. స్టెయిన్‌బాచ్‌లో మంగళవారం ఉదయం ఇద్దరు యువ పైలట్లు చిన్నపాటి విమానాల్లో టేకాఫ్, ల్యాండింగులు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈక్రమంలో చిన్న రన్వేపై ఇద్దరూ ఒకేసారి ల్యాండింగుకు ప్రయత్నించారు. ఈక్రమం లోనే దాదాపు 400 మీటర్ల ఎత్తులో రెండు విమానాలు ఢీకొన్నాయని పైలట్ ట్రైనింగ్ స్కూల్ ప్రెసిడెంట్ ఆడమ్ పెన్నెర్ వెల్లడించారు. రెండింట్లోనూ రేడియోలు ఉన్నప్పటికీ.. విమానాలు దగ్గరగా రావడాన్ని పైలట్లు గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ఆయన తెలిపారు. శ్రీహరికి ఇప్పటికే ప్రైవేటు పైలట్ లైసెన్స్ ఉండగా.. కమర్షియల్ పైలట్ సర్టిఫికేట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఇదిలాఉంటే, హర్వ్స ఎయిర్ పైలట్ స్కూల్ సుదీర్ఘకాలంగా శిక్షణ ఇస్తోంది. ఏటా దాదాపు 400మంది విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నట్టు అంచనా. వినోదంతోపాటు వృత్తిపరమైన శిక్షణ కోసం అనేక దేశాల నుంచి ఇక్కడకు వస్తారని సమాచారం.

# ఆ మాట అన్నందుకే టారిఫ్ వడ్డన

–చక్రవర్తి అవసరం లేదన్న బ్రెజిల్
–50శాతం టారిఫ్ పెంచిన ట్రంప్



బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను వేధిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంతో ఆ దేశంపై 50శాతం సుంకం విధిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవల తమ విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇలా సుంకాలు విధించడం గమనార్హం. ఆగస్టు 1నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని ట్రంప్ తెలిపారు. బ్రెజిల్ స్వేచ్ఛా ఎన్నికలపై దాడులు చేస్తోందన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లూలాను ఉద్దేశించి రాసిన లేఖలో బోల్సోనారోపై దేశం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. ఆయనపై జరుగుతున్న విచారణ కూడా ఆపేయాలన్నారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై యూఎస్ దర్యాప్తు ప్రారంభించనున్నట్టు తెలిపారు. కాగా, ఏకపక్షంగా టారిఫ్‌లను పెంచిన చర్యపై ఆర్థికచట్టాలకు అనుగుణంగా ఎదుర్కొంటామని లూలా ఎక్స్ వేదికగా స్పందించారు. కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా బ్రెజిల్ ఉంది. 2024లో నాలుగు మిలియన్ టన్నుల లోహాన్ని రవాణా చేసింది.

మరోవైపు.. బోల్సోనారోకు మద్దతుగా బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు వాషింగ్టన్‌కు బలమైన భాగస్వాములని పేర్కొంది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గుచేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33మందిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్లో విచారణ జరుగుతుంది. ఈ తిరుగుబాటు కుట్ర నిజమని తేలితే స్థానిక చట్టాల ప్రకారం శిక్ష పడే అవకాశం ఉంది.

# నిధులివ్వకుంటే.. వాళ్లను బతికించలేం

- **2029నాటికి 40లక్షల ఎయిడ్స్ మరణాలు**
- **ఐరాస ఎయిడ్స్ విభాగం అంచనా..**
- **ట్రంప్ సర్కారు సాయం నిలిపివేతపై ఆందోళన**

ట్రంప్ ప్రభుత్వం హెచ్ఐవీ నిధులను పునరుద్ధరించకపోతే 2029నాటికి 40లక్షల ఎయిడ్స్ సంబంధిత మరణాలు, మరో 60లక్షల హెచ్ఐవీ కేసులు నమోదయ్యే ప్రమాదముందని ఐరాస ఎయిడ్స్ విభాగం హెచ్చరించింది. "గత ఆరు నెలలుగా అమెరికా నిధులు నిలిపివేయడం షాక్‌కు గురిచేస్తోంది. ఇప్పటికే సరఫరా చైన్ అస్థిరంగా మారిపోయింది. ఆరోగ్య కేంద్రాలు మూసివేయడంతోపాటు వేలాది క్లినిక్కులు సిబ్బందిలేకుండా ఖాళీగా మిగిలిపోయాయి. అనేక సంస్థలు హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాలను నిలిపివేశాయి" అని ఐరాస నివేదిక పేర్కొంది. యుద్ధాలు, భౌగోళిక-రాజకీయ పరిస్థితులు, వాతావరణ మార్పులు ఈ ముప్పును మరింత పెంచేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పేదరిక నిర్మూలన, వ్యాధుల నివారణ, మానవతా సాయం లక్ష్యంతో యూఎస్ ఎయిడ్ ఫండ్ ఏర్పాటైంది. అమెరికా ప్రభుత్వం నిర్వహించే అతిపెద్ద మానవత, అభివృద్ధి పనుల విభాగంలో వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారు. 160కి పైగా దేశాల్లో ఏడాదికి దాదాపు రూ.3.8 లక్షల కోట్లను అమెరికా ఖర్చు చేస్తోంది. 2025లో హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల కోసమే సుమారు రూ.34 వేల కోట్లు వెచ్చించాలనే ప్రతిపాదనలు చేసింది. కానీ, డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ ఫెడరల్ గ్రాంట్లు, రుణాలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలను షాక్‌కు గురిచేసింది.




# అది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల వైఫల్యమే

**ట్రంప్‌పై దాడి ఘటనలో ఆరుగురి సస్పెన్షన్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో పెన్సిల్వేనియాలోని బట్లర్ కౌంటీలో డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటనకు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల వైఫల్యమే కారణమని తేల్చారు. ఈ క్రమంలో నాడు విధుల్లో ఉన్న ఆరుగురిని సస్పెండ్ చేస్తూ సీక్రెట్ సర్వీస్ నిర్ణయం తీసుకొంది. ఈ విషయాన్ని ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మ్యాట్ క్విన్ వెల్లడించారు. వీరందరినీ భవిష్యత్తులో కీలక విధులకు దూరంగా ఉంచుతామన్నారు. బట్లర్‌లో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత సీక్రెట్ సర్వీస్‌దేనని చెప్పారు. అదో ఆపరేషనల్ వైఫల్యమని అంగీకరించారు. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామన్నారు. ట్రంప్‌పై దాడి జరిగి మరో మూడు రోజుల్లో ఏడాది



పూర్తికానున్న వేళ సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీ ఈ నిర్ణయం వెలువరించడం గమనార్హం. 2024 జులై 13న బట్లర్ కౌంటీలో ప్రచారం వేళ ఓ 20 ఏళ్ల కుర్రాడు క్రూక్స్ అత్యాధునిక రైఫిల్‌తో కాల్పులు జరిపాడు. తూటా ట్రంప్ చెవిని చీల్చుకొంటూ వెళ్లింది. ఈ దాడి నుంచి ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై సెనెట్ రిపోర్టులో సీక్రెట్ సర్వీస్ చేపట్టిన ఏర్పాట్లలో లోపాలను ఎత్తి చూపారు. వీటిని నివారించుకొనే అవకాశం ఉన్నా ఆ సంస్థ పట్టించుకోలేదని.. అదే నిందితుడు క్రూక్స్ దాడి చేసేందుకు కలిసొచ్చిందని వెల్లడించింది. సీక్రెట్ సర్వీసు సిబ్బందిలో ఎవరు ఏమి చేయాలనే బాధ్యతలపై కూడా స్పష్టత లేదని.. సమన్వయలేమి కూడా కారణమైందని పేర్కొంది. ట్రంప్‌పై బట్లర్ కౌంటీలో కాల్పులు అమెరికా అధ్యక్ష ఎన్నికలను మలుపుతిప్పాయి. ఈ ఘటన తర్వాత ట్రంప్ పాపులారిటీ భారీగా పెరిగింది. బిలియనీర్ ఎలాన్ మస్క్‌వంటి వారు ఆయనకు బహిరంగంగా మద్దతు ప్రకటించి ప్రచారంలో పాల్గొన్నారు.